జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 86 విశాఖపట్నం | శనివారం 11 డిసెంబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00

# సేవకా.. సెలవిక..

## భరతమాత ముద్దుబిడ్డకు యావత్ జాతి నివాళి










దేహంతో వెళ్లిపోదు మీగాథ.. దేశంలా మిగిలిపోతుంది మీ చరిత



### ముగిసిన రావత్ దంపతుల అంత్యక్రియలు
### 17 ఫిరంగులతో గన్ సెల్యూట్
### ఒకే చితిపై భార్యభర్తలు
### కన్నీటితో వీడ్కోలు చెప్పిన దేశం

న్యూఢిల్లీ,డిసెంబరు 10, ప్రజాపాలన ప్రతినిధి: భారత దేశ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్, ఆయన భార్య మధులిక భౌతికకాయాలకు ఒకే చితిపై తుది వీడ్కోలు పలికారు. ఇద్దరు కుమార్తెలు , కృతిక, తారిణి కలిసి వారికి అంత్య క్రియలు నిర్వహించారు. జీవిత ప్రయాణంలాగే, జనరల్ రావత్ చివరి ప్రయాణం కూడా అపూర్వమైనది. ఆయనతో కలిసి ఏడడుగులు నడిచిన సతీమణి ఆయన తోడుగానే వెళ్ళిపోయారు. సైనికా.. సెలవికా అంటూ సిడిఎస్ బిపిన్ రావత్‌కు భారతావని కన్నీటి వీడ్కోలు పలికింది. యావత్ ప్రజానీకం రావత్‌కు నివాళి అర్పించింది. మీ త్యాగం మరువలేనిదంటూ రావత్ సేవల్ని స్మరించుకుంది అఖండ భారత్. ఢిల్లీ కంటోన్మెంట్ లోని బ్రార్ స్క్వేర్ స్మశాన వాటికలో జనరల్ బిపిన్ రావత్ , ఆయన భార్య మధులిక రావత్ అంత్యక్రియలు ముగిశాయి. కూతుళ్లు కృతిక , తరుణి చితికి నిప్పంటించారు. సైనిక లాంఛనాలతో జనరల్ రావత్ దంపతుల అంత్యక్రియలు జరిగాయి. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , త్రివిధదళాధిపతులు , ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు పలువురు ప్రముఖులు అంత్యక్రియలకు హాజరయ్యారు. జనరల్ రావత్ గౌరవార్థం 17 తోప్‌ల సెల్యూట్ చేశారు. వేలాదిమంది జనం జనరల్ రావత్‌కు తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాలకు చెందిన 800 మంది సైనికుల ఆధ్వర్యంలో అంత్యక్రియలను నిర్వహించారు.

(మిగతా 2లో..)

# గుంటూరు జిల్లాలో విషాదం..
## ఆరుగురు వేద పాఠశాల విద్యార్థులు మృతి

గుంటూరు: గుంటూరు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అచ్చంపేట మండలం మాదిపాడులోని కృష్ణా నదిలో స్నానానికి వెళ్లిన ఆరుగురు వేద పాఠశాల విద్యార్థులు ప్రమాదవశాత్తు నీట మునిగి మృత్యువాత పడ్డారు. మృతులను.. మధ్యప్రదేశ్‌కు చెందిన శివ శర్మ(14), ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన.. నితీష్ కుమార్ దీక్షిత్ (15), హర్షిత్ శుక్ల (15), శుభం త్రివేది (17), అన్షనం శుక్లా (14), కె. సుబ్రహ్మణ్యంగా గుర్తించారు. వీరంతా మాదిపాడు సమీపంలోని శ్వేత శృంగా చలం



వేద పాఠశాలలో వేద విద్యను అభ్యసిస్తున్నారు.

**విద్యార్థుల మృతి పట్ల గవర్నర్ దిగ్భ్రాంతి**

గుంటూరు జిల్లాలో చోటు చేసుకున్న విషాద సంఘటన పట్ల ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్వేత శృంగా చలం వేద పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు అచ్చంపేట మండలం లోని మాదిపాడు సమీపంలో కృష్ణా నదిలో ఈతకు దిగి ప్రమాదవశాత్తూ నీటమునిగి మృతి చెందటం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు గవర్నర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చిన్నారుల భద్రత విషయంలో వివిధ సంస్థల యాజమాన్యాలు మరింత శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు రాజ్ భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.

**ఘటన దురదృష్టకరం**

వేద పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు మృతి

(మిగతా 2లో..)

# రాజధాని గ్రామాలు పంచాయతీ పరిధిలోకి రావు

అమరావతి: రాజధాని ప్రాంత గ్రామాలు పంచాయతీ పరిధిలోకి రావని, మునిసిపాలిటీ పరిధిలోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. అందుకే ఆ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదని తెలిపింది. రాజధాని ప్రాంత ఏర్పాటు ప్రక్రియలో పలు లోపాలున్నాయని, వాటిని సరిదిద్దుతున్నామని చెప్పింది. గ్రామ సభలు నిర్వహించకపోవడం, పంచాయతీలు తీర్మానాలు చేయకపోవడం వంటి లోపాలను సరిదిద్దాల్సి ఉందంది. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఎన్నికలు నిర్వహించకపోతే ఆ గ్రామాల ప్రజలు వారి సమస్యలను ఏ ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకెళ్లాలని ప్రశ్నించింది.ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) స్వతంత్రంగా వ్యవహరిస్తున్నట్లు లేదని, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నట్లు ఉందని వ్యాఖ్యానించింది. ఎన్నికల నిర్వహణపై వైఖరి ఏమిటో స్పష్టంగా చెప్పాలని ఎస్ఈసీని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.




మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు మండలాల్లోని గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ తుళ్లూరుకు చెందిన కొమ్మినేని కోటేశ్వరరావు, మరికొందరు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ దేవానంద్ విచారణ జరిపారు.

(మిగతా 2లో..)



## అపోహలు వీడండి.. ఓ టి ఎస్ ను సద్వినియోగం చేసుకోండి



వేటపాలెం(ఒంగోలు) : అపోహలు వీడండి.. ఓ టి ఎస్ ను సద్వినియోగం చేసుకోండి...,అని చీరాలనియోజకవర్గ వైసిపి నేత ప్రత్తి వెంకట సుబ్బారావు పిలుపు నిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఉన్నత విద్యావంతులు వేటపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకంను, 1985 తదుపరి గృహనిర్మాణ పథకము వినియోగించు కొన్న ప్రతి లబ్ధిదారుడు, యీ నెల 20వ తేదీ లోపు 10000/- లు చెల్లించి, గృహ హక్కు పత్రం పొందమని కొరినారు చీరాలనియోజకవర్గ వైసిపి నేత ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు. కార్యక్రమం లో వేటపాలెం మండల గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ ఉషయ్, రాష్ట్ర ఏస్ సి సెల్. రాష్ట్ర కార్యదర్శి బొల్లాపల్లి బెంజిమన్,, పార్టీ నాయకులు ఆసాదిసుబ్రహ్మణ్య రెడ్డి, వార్డ్ మెంబర్ వూటుకూరి కోటిస్వామి గుప్తా, పింజల సుబ్రహ్మణ్యం, షేక్ మాబూ సుభాని, వంకా శ్రీనివాసరావు, గొడవర్థి రామకృష్ణ, వూటుకూరి లక్ష్మణ స్వామి, కొనుదుల సుధాకర్, రావి మస్తాన్ రెడ్డి, పూల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. ఉషయ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన యీ సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని వినియోగించుకొని, రూ. 10,000/- లు చెల్లించి , గృహ హక్కు పత్రం పొందాలని కోరారు .అత్యవసర పరిస్థితిలో ఆస్తి తనఖా పెట్టి,ఋణం తీసుకోవాలన్నా చాలా తేలికని,అదేవిధముగా బిడ్డలకు హక్కు పత్రం మార్పిడి చేసుకోవచ్చు, అమ్ముకోవచ్చని బెంజీమన్ అన్నారు. మరల ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, 22(ఏ)లో నిషేధిత జాబితా నుండి కూడా తొలగించి , హక్కు పత్రం యివ్వబడునని,డిసెంబర్,21వ తేది నుండి, అంద చేయబడునని అవగాహన సదస్సు లో తెలియజేసారు.అనేక మంది పార్టీ ఉన్నత విద్యావంతులు పాల్గొని ఓ టి ఎస్ ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పోలీసులతో సహకరించండి:డి ఎస్పీ శ్రీకాంత్



ఇంకొల్లు(ఒంగోలు) : ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు, గురువారం రాత్రిఇంకొల్లు సర్కిల్ పరిధిలో ప్రజలకు, స్థానిక అధికారులు,గ్రామ రక్షణ దళం సభ్యులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో డి ఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ,రాష్ట్రంలో దొంగతనాలకు పాల్పడే గ్యాంగులు ప్రవేశించాయని, అధికారులు ప్రజలు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని చీరాల డి.యస్.పి. పి. శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంకొల్లు సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు మరియు గ్రామం లో పనిచేసే అధికారులు, అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో వివిధ వేష ధారణ లో,వృద్ధాశ్రమాలు, దేవాలయాలు, అన్న దానాలు, యాచకులు, కాగితాలు ఏరుకునే వారి రూపంలోనో,రకరకాల రూపాల్లో, గ్రామాల్లో సంచరిస్తూ ఉంటారని,వారిపై దృష్టి పెట్టాలని, ఇంటి చుట్టుపక్కల, మీ గ్రామంలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే, వెంటనే మాకు కానీ ,మా సిబ్బందికి గాని వారి ఫోటో తీసి మా నెంబర్లకు వాట్సాప్ కు పెట్టాలని, గ్రామాల్లో కూడా స్వచ్ఛందంగా, యువకులు రక్షణ బాధ్యతలు తీసుకొని, ప్రతిరోజు రాత్రి 10 గంటల నుండి వేకువజామున మూడు గంటల వరకు రక్షణ బాధ్యతలను చేపట్టాలని, పోలీస్ సిబ్బంది కూడా, ప్రతిరోజు గ్రామాలలో నైట్ గస్తీ తిరుగుతారని చీరాల డి.యస్.పి. పి.శ్రీకాంత్ తెలియజేశారు.కార్యక్రమంలో ఇంకొల్లు యస్.ఐ యన్.సి.ప్రసాద్, గ్రామ రక్షణ దళం సభ్యులు పాల్గొన్నారు.

# సేవకా.. సెలవిక..

(మొదటి పేజీ తరువాయి)



జనరల్ రావత్ నివాసం నుంచి బ్రార్ స్క్వేర్ స్మశానవాటిక వరకు అంతిమయాత్ర సాగింది. భారత్‌మాతాకీ జై అంటూ ప్రజలు ఆయనకు నివాళి అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. సూర్యుడు , చంద్రుడు ఉన్నంత కాలం మీ పేరు చిరస్థాయిలో మీ పేరు నిలిచిపోతుందని నినాదాలు చేశారు. శ్రీలంక,బంగ్లాదేశ్ , నేపాల్ , భూటాన్‌కు చెందిన ఆర్మీ కమాండర్లు అంత్యక్రియలు హాజరయ్యారు.దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి బిపిన్ రావత్. దేశానికి తొలి సిడిఎస్‌గా సేవలందించారు. విధి నిర్వహణలోనే అమరుడయ్యారు. బిపిన్ ఇక లేరని తలుచుకొని విషాదంలో మునిగిపోయింది యావత్ దేశం. తమిళనాడు లోని కున్నూరు దగ్గర జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో జనలర్ రావత్‌తో పాటు ఆయన భార్య మధులిక , 11 మంది ఆర్మీ సిబ్బంది చనిపోయిన విషయం తెలిసిందే.హెలికాప్టర్ దుర్ఘటనలో దుర్మరణం చెందిన బిపిన్ రావత్ అంత్యక్రియలు ముగిశాయి. సైనిక లాంఛనాల మధ్య రావత్ అంత్యక్రియలు జరిగాయి. అశ్రునయనాల మధ్య రావత్‌కు తుది వీడ్కోలు పలికింది ఆర్మీ. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ఆర్మీ అధికారులకు టీవీ9 టీమ్ ఘన నివాళి అర్పించింది. హైదరాబాద్ ట్యాంక్‌బండ్, చార్మినార్, హైటెక్స్, పీపుల్ ప్లాజాలో ఆర్మీ అధికారుల చిత్రపటాలను ఏర్పాటు చేసింది టీవీ9. ఆర్మీ ఉన్నతాధికారుల చిత్రపటాలకు నగర వాసులు బరువెక్కిన హృదయంతో నివాళి అర్పించారు. చిత్రపటాల దగ్గర పుష్పగుచ్ఛాలు ఉంచి ఆర్మీ ఆఫీసర్స్ త్యాగాల్ని స్మరించుకున్నారు.

## నూజివీడు ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తా : జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక



ప్రజాపాలన ప్రతినిధి , నూజివీడు , డిసెంబర్ 10 నూజివీడు ప్రాంతం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఛాంబర్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక , శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లాపరిషత్ చైర్మన్ పర్సన్ హారిక మాట్లాడుతూ నూజివీడు ప్రాంతంలో సాగు నీరు , త్రాగు నీరు , రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలకల్పనకు తాను పూర్తి స్థాయిలో అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలనను సాగిస్తున్నారన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో విన్నూత్నమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ తిరుగులేని ప్రజాభిమానాన్ని సంపాదిస్తున్నారన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలుతో పాటు , వాటిని అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. మన రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు , సచివాలయ వ్యవస్థ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలిచాయన్నారు. శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్. రాజశేఖర రెడ్డి ట్రిబుల్ ఐటీ , కృష్ణా జలాలు అందించి నూజివీడు ప్రాంతం అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని , ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో పయనించి నూజివీడును హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు . ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారికను శాలువా తో శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్లు గుడిమళ్ల కృష్ణంరాజు , గరికిపాటి శ్రీదేవి , ఎంపిపిలు ఆరెపల్లి శిరీష , గోళ్ల అనూష , యంపిడివో జి రాణి , నియోజకవర్గంలోని యంపిపిలు , వైస్. యంపిపిలు , పార్టీ అధ్యక్షులు , పార్టీ నాయకులు , ప్రభృతులు పాల్గొన్నారు.

## మెగా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన వైసిపీ నేత కరణం.వెంకటేష్‌బాబు



చీరాల(ఒంగోలు) : చీరాల బాయ్స్‌హైస్కూల్లో మెగాఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను, వైసిపీయువనేత కరణం.వెంకటేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి యువతకు క్రీడలు ఎంతో అవసరం.అదేవిధంగా చదువు కూడా అంతే అవసరం.ఆటల్లో ఎన్నో ఆటలు ఉన్నాయి.ఏ ఆటకు ఉన్న గుర్తింపు ఆ క్రీడదే.ఫుట్ బాల్, వాలీబాల్ వంటివికూడా అవేజాబితాలోకి వస్తాయి.గెలుపు ఓటములు కూడా అంతే సహజం.గెలిస్తే పొంగిపోకూడదు, ఓడిపోతే కృంగిపోకూడదని, రెండింటిని సమానంగా తీసుకోవాలి అని తెలిపారు.పన్నెండవ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయని, గెలుపొందినజట్లకు శాసనసభ్యులుకరణం.బలరాం చేతులమీదుగా, బహుమతిప్రధానోత్సవం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు.ఈ కార్యక్రమంలో చీరాల డి.యస్.పి.పీ.శ్రీకాంత్,చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు,ట్రాఫిక్ ఎస్.ఐ.సాల్మన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బిపిన్ రావత్ స్వగృహం

ఉత్తరాఖండ్ రాష్ట్రం పౌరీగర్వాల్ లోని పౌరీ శివారు ప్రాంతంలో ఉన్న ఈ అతి సామాన్య గృహమే బిపిన్ రావత్ గారి సొంతిళ్ళు..ఆయన రిటైర్మెంట్ తరువాత ఈ ఇల్లు ఉన్న స్థానంలో కొత్తిళ్ళు కట్టించి సేంద్రియ వ్యవసాయం చేసుకుంటూ జీవించాలని భావించారు.. లండన్, దుబాయ్, బూర్జ్‌ఖలీఫా, న్యూజెర్సీలలో ఆస్తులు కూడబెట్టుకుంటున్న నేటి నాయకులు ఆయనను చూసి బుద్ధి తెచ్చుకుంటారని ఆశిద్దాం....!!

## గుంటూరు జిల్లాలో విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఘటనపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కృష్ణా నదిలో ఈతకు దిగి విద్యార్థులు మరణించటం దురదృష్టకరం అన్నారు. ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## రాజధాని గ్రామాలు పంచాయతీ పరిధిలోకి రావు

(మొదటి పేజీ తరువాయి)

పిటిషనర్ తరపు న్యాయవాది కె.శ్రీనివాసమూర్తి వాదనలు వినిపిస్తూ, ఎస్ఈసీ ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ బాధ్యతను నిర్వర్తించకుండా రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకుంటోందన్నారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది కాసా జగన్‌మోహన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, రాజధాని పరిధిలోని గ్రామాలన్నీ మునిసిపాలిటీ పరిధిలోకి వస్తాయని, అందువల్ల పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రశ్నే తలెత్తదన్నారు. ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది పి.వీరారెడ్డి వాదనలు వినిపిస్తూ, ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. కోర్టులో కేసులు పెండింగ్ ఉన్నందున ఎన్నికలు సాధ్యం కావని ప్రభుత్వం చెప్పిందన్నారు. అందరి వాదనలు విన్న న్యాయమూర్తి, సీఆర్‌డీఏ తిరిగి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై వైఖరి ఏమిటో తెలుసుకుని చెప్పాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నాడే హక్కుల ఉల్లంఘనా ..?

టి.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి అంబూరుసింధూజ

తిరుపతి,ప్రజాపాలన ప్రతినిధి: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నాడే టిటిడి యాజమాన్యం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిందని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి అంబూరుసింధూజ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. తిరుమల తిరుపతి పరిపాలనా భవనం ముందు గత కొన్ని రోజులుగా నిరసన తెలియజేస్తున్న కార్మికులను ఈరోజు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతుకలను అణచివేసే ఈ ప్రయత్నంలో భాగంగా అక్రమ అరెస్టులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు ప్రజాస్వామ్య దేశంలో కార్మికులు తమ నిరసనను తెలియజేసే హక్కు కూడా లేదా అని అన్నారు అప్రజాస్వామికం అయినటువంటి ఈ సంఘటనపై వైసీపీ ప్రభుత్వం మరియు టిటిడి అధికారులే సమాధానం చెప్పాలని అన్నారు. గత కొన్ని రోజులుగా పారిశుధ్య మహిళా కార్మికులు రోడ్డు మీదే తింటూ రోడ్డుమీద పడుకుంటూ వారి ఉద్యోగ భద్రత కోసం శాంతియుతంగా తమ నిరసనను తెలియ చేస్తూ ఉంటే పోలీస్ బలగాలతో వారిపై బలప్రయోగం చేసి వారిని భయభ్రాంతులకు గురి చేసి అక్రమంగా అరెస్టు చేశారన్నారు, టిటిడి పరిపాలనా భవనం పరిసర ప్రాంతాలను అష్ట దిగ్బంధనం చేసి మహిళా కార్మికులను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు .స్వామి వారి ఆదాయాన్ని ఖండాంతరాల దాటి ఖర్చు చేస్తారు కానీ స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు సేవ చేసే కార్మికులకు వారి న్యాయమైన కోరికలు తీర్చడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఎందుకు డొంకదారులు వెతుకుతున్నారో సమాధానం చెప్పాలన్నారు .శాంతియుతంగా తమ కోర్కెల సాధనకై నిరసన తెలియజేస్తు అరెస్టు కాబడిన కార్మికులను కార్మిక నాయకులను బేషరతుగా విడుదల చేసి వారి న్యాయమైన కోర్కెలను సత్వరం పరిష్కరించాలని టీఎన్టీయూసీ రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## అమరులైన భారత జవానులకు ఘన నివాళి



ఒంగోలు : దేశ ప్రజలకు రక్షణ కవచంలా ఉన్న సైనికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టం కరమని , బీజేపీ మైనారిటీ మోర్చా ఫార్మేర్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్. ఖలీఫాతుల్లాబాషా అన్నారు.బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో, త్రివిద దళాల సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్,వారి సతీమణి మధులికారావత్, మరో 12మంది సైన్యాధి కారులు,బిపిన్ రావత్‌కు, వ్యక్తిగత భద్రతా అధికారిగా పనిచేస్తున్న, చిత్తూరు జిల్లాకు చెందిన, తెలుగుతేజం లాన్స్ నాయక్ సాయితేజ, హెలీకాప్టర్ ప్రమాదంలో అకాల మరణం చెందడం దురదృష్టకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఘన నివాళిని అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా ఫార్మేర్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్. ఖలీఫాతుల్లాబాషా,బీజేపీ డాక్టర్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్. కొమ్మి నర్సింగరావు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మీనా కుమారి,ఒంగోలు నగర ఐదవ మండల బీజేపీ అధ్యక్షులు, కంభంపాటి అంజనేయులు, ఒంగోలు నగర బీజేపీ ఒకటవ మండల అధ్యక్షుడు పాలిబోయిన మధు,బీజేపీ నాయకులు.సత్యవతి,దానిశెట్టి రాము,షేక్. అహీత్ తదితరులు పాల్గొన్నారు.

# సుబాబుల్ రైతుల సమస్యలు పరిష్కరించకపోతే సీఎం కార్యాలయం ముట్టడి

### సామాజిక వనరైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి

### ప్రభుత్వంపై రైతులు విశ్వాసం కోల్పోయారు

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్




చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి)సుబాబుల్ రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని సామాజిక వనరైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి హెచ్చరించారు. సామాజిక వన రైతుల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సామాజిక వనరైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి మాట్లాడుతూ సుబాబుల్ రైతుల సమస్యలు పరిష్కరించాలని నాడు, నేడు ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, అధికారులను కలసి విన్నవించినా నేటికి సమస్య పరిష్కారానికి చొరవ చూపలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సుబాబుల్ రైతుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ రైతు పోరాట స్ఫూర్తితో సుబాబుల్ రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సంప్రదింపులు, చర్చలతో సమస్య పరిష్కారానికి నోచుకోవటం లేదని, ఆందోళనలు నిర్వహిస్తేనే ఫలితం ఉంటుందన్న నిజం ఢిల్లీ రైతుల పోరాటం స్పష్టం చేసిందన్నారు.సుబాబుల్ రైతులకు మద్దతు ధర కల్పించాని కోరుతూ అన్ని రైతుల సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 18 తేదీ విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతు సంఘాల మద్దతుతో ఈ నెలఖారుకు ఛలో సిఎం క్యాంప్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు వివరించారు. సుబాబుల్, జామాయిల్, సరుగుడు పంటను సాగు చేసిన రైతులు అధైర్యపడద్దని, పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.

ప్రభుత్వంపై రైతులకు విశ్వాసం పోయింది...

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ సుబాబుల్ పంట పండించిన రైతులు తమకు నాడు ప్రకటించిన మద్దతు ధర అందించాలని పోరాటం చేస్తుంటే పాలకులు పట్టించుకోకపోవటం దారుణమన్నారు. పాదయాత్రలో వైఎస్ జగన్ స్వయంగా సుబాబుల్ పంటకు టన్ను కు రూ. 5వేలు ఇప్పిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. రైతులు ఏ పంటలు వేసుకోవాలో.. ఏ పంటకు ఎంత ధర ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంపై, అధికారులపై రైతులకు విశ్వాసం, నమ్మకం చెదిరిపోయిందని, రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. రైతులు పార్టీలకు అతీతంగా తమ సమస్యలపై ఐక్యంగా ఉద్యమిస్తే తప్పా ఫలితం రాదని తెలిపారు. సుబాబుల్ రైతులసమస్యలపై పలు మార్లు మంత్రులు, అధికారులను కలసినా కమిటీలు వేశామని, మిల్లలు యజమానులతో మాట్లాడతామని ఇలా కుంటి సాకులు చెప్పి సాబుబుల్ రైతులు తమ పంటను తప్పని పరిస్థితుల్లో నష్టాలకు తెగనమ్ముకొనేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇక నైనా దిగిరాకపోతే రైతు సంఘాల నాయకులు, రైతులతో కలసి సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపడతామని తెలిపారు.

ప్రభుత్వం స్పందించాలి ...

సరైన మద్దతు ధర లేక సుబాబుల్, జామాయిల్, సరుగుడు పంటను సాగు చేసిన రైతులు దీనావస్తలో ఉన్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయాలని సామాజిక వనరైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు డిమాండ్ చేశారు. అనేక వేల ఎకరాల్లో సుబాబుల్, జామాయిల్ కర్రను కొనుగోలు చేసేవారు లేక కోతకు వచ్చిన కర్ర కూడా పొలాల్లోనే ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, సామాజిక వన రైతుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము, అధ్యక్షుడు ముప్పాళ్ల అమర లింగేశ్వరరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కె వీరారెడ్డి, ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ముసునూరు రమేష్, రైతు నాయకులు ధూళిపాళ్ల వీరనారాయణ, చంద్ర రామ్మోహన్‌రావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏపీ మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రూ.2.96 లక్షల ఖరీదైన ట్రై సైకిల్స్ పంపిణీ

## పెనుగొండ మండలం లో ఎనిమిది మందికి అందుచేసిన మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ,ప్రజాపాలన ప్రతినిధి : దివ్యాంగులు ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్లాలన్నా చాలా కష్టపడే వారని, వారికి చేదోడు గా సహాయకారిగా ఉండేందుకు ఉచితం గా బ్యాటరీ మూడు చక్రాల సైకిల్స్ అందచేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరకువాడ శ్రీరంగనాథరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలానికి చెందిన ఎనిమిది మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ ఇటువంటి ట్రై సైకిల్స్ ఉచితంగా అందచేయ్యడం ద్వారా వారిలో ఆత్మ విశ్వాసం పెంచడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దివ్యాంగులకు భగవంతుడు ఏదో ఒక విద్యలో నైపుణ్యత ఇచ్చి ఉంటాడని వాటిని కనుగొని వాటికనుగుణంగా జీవనం సాగించాలని మంత్రి అన్నారు. ఎటువంటి శారీరక శ్రమ లేకుండా దివ్యాంగులు సులభంగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి చేరుకోగలుగుతున్నారని తెలిపారు. కాలానుగుణంగా ప్రస్తుత కాలంలో బ్యాటరీ మూడు చక్రాల సైకిల్ అందచేస్తున్న ట్లు పేర్కొన్నారు. యూనిట్ ఖరీదు రూ.37 వేలు చొప్పున ఎనిమిది బ్యాటరీ ట్రై సైకిల్స్ కోసం రూ.2 లక్షల 96 వేలు వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి అందించడం జరిగిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, వెనుకబడిన వర్గాల, నిరుపేద కుటుంబాలతో పాటు దివ్యాంగులకు కూడా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు నాడు-నేడు కార్యక్రమం, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న గోరుముద్ద వంటి ఎన్నో పథకాలు అందుబాటులోకి తెచ్చిందని శ్రీరంగనాథరాజు తెలిపారు.



నిరుపేదల పిల్లలు కూడా ఉన్నత విద్య నభ్యసించుటకు కూడా చేయూతను ఇస్తుందన్నారు. మన ప్రభుత్వం అభివృద్ధి పనులు తో పాటు సంక్షేమానికి నిదర్శనం ఇటువంటి కార్యక్రమాలనేనని ఆయన తెలిపారు. పెనుగొండ మండలం లోని 8 మంది దివ్యాంగులు ఏ. సాయిబాబు, బి.శ్రీనివాసరావు, సిహెచ్. తాతారావు, సీహెచ్. పుష్పకుమారి, కె. ఫిలిప్, కె. రాజేశ్వరి, ఎమ్. సుగుణ రావు లకు మంత్రి చేతులమీదుగా బ్యాటరీ ట్రై సైకిల్స్ అందచేశారు. మన ప్రాంతంలోని దివ్యాంగులు ఎవరికైనా సైకిలు రాకపోయినా అర్హత కలిగిన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి పోడూరి గోవర్ధన్, ఎంపిపి పోతినీడు వెంకటేశ్వరరావు, ఏఎంసి ఛైర్మన్ జి. చిట్టిరత్నం, ఏవో బి.శ్రీనివాస్, సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు హాజరయ్యారు.

## 107 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకి హాజరు: ఆర్డీవో



కొవ్వూరు,ప్రజాపాలన ప్రతినిధి : కొవ్వూరు, గోపాలపురం, పోలవరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ ఆయా, సహాయకులు, టీచర్ పోస్టుల భర్తీని అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని ఆర్డీవో ఎస్. మల్లిబాబు, తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం మూడు ప్రాజెక్ట్ లకు చెందిన అంగన్వాడీ కేంద్రాల అంగన్వాడీ కార్యకర్త లు, ఆయా (సహాయకులు) పోస్టు లకు, అంగన్వాడీ టీచర్ పోస్టు పదోన్నతులకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కొవ్వూరు డివిజన్ పరిధిలోని ఈ రోజు ఐసీడీఎస్ ఆరు ప్రాజెక్ట్ లకు చెందిన తొమ్మిది మండలాల్లో అంగన్వాడీ కేంద్రాలలో సిబ్బంది కొరత లేకుండా పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకం కోసం ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఈపోస్ట్ ల కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలకు ఇంటర్వ్యూలో వారి సామర్థ్యం, నైపుణ్యం పై ఇంటర్వ్యూ చెయ్యడం జరిగిందనితెలిపారు. ఈ అంగన్వాడీ కేంద్రాలలో పనిచేసే సిబ్బందికి అంకితభావం, సేవ గుణం కలిగి ఉండడం తో పాటు పిల్లల సంరక్షణ , ఇంగ్లీషు లో కనీస పరిజ్ఞానం అంశాలపై సూచనలు చెయ్యడం జరిగిందన్నారు. మొత్తం ఈరోజు నిర్వహించిన ఇంటర్వ్యూలో కొవ్వూరు, తాళ్లపూడి, గోపాలపురం, దేవరపల్లి మండలాలకు చెందిన నాలుగు అంగన్వాడీ ఆయా,19 సహాయకుల పోస్ట్ ల నియామకాలకు, 3 టీచర్ పోస్టుల పదోన్నతుల భర్తీ కోసం ఇంటర్వ్యూలను నిర్వహించామని తెలిపారు. మొత్తం 107 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకి హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలను ఐసీడీఎస్ పీడీ కె. విజయ కుమారి, ఏన్జివో డాక్టర్ కె. సత్యవతి, తో పాటు సంబంధించిన మండల సీడీపీఓ లు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేతి రెడ్డి శివ కుమార్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్ రావు



కావలి, డిసెంబర్ 10, ప్రజా పాలన ప్రతినిధి :కావలి వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో కావలి మాజీ ఎమ్మెల్యే శ్రీ బీద మస్తాన్ రావు పాల్గొన్నారు. ఆయన వెంట గాధం శెట్టి వేణుగోపాల్,డాక్టర్ సుబ్బారావు, నున్నా వెంకట్రావ్, గుత్తికొండ కిషోర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వాహనాలను బహిరంగ వేలం: డిటిసి యం పురేంద్ర



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి:ఈనెల 13, 14 తారీఖులలో వాహనాల బహిరంగ వేలం వేస్తున్నట్లు డిటిసి కార్యాలయం, విజయవాడ నుంచి డిటిసి యం పురేంద్ర తెలిపారు. జిల్లాలోని రవాణాశాఖ అధికారులచే తనిఖీలలో సరైన రికార్డులు చూపించని వాహనాలను సీజ్ చెయ్యడం జరిగిందని, వాహనాలకు సంబంధించి విడిపించుకోవడానికి ఎవరు ముందుకు రాలేదని, అటువంటి వాహనాలను బహిరంగ వేలం వేస్తున్నట్లు డిటిసి యం పురేంద్ర తెలిపారు. స్థానిక బందరు రోడ్డులోని డిటిసి కార్యాలయం నుండి శుక్రవారంనాడు ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిటిసి యం పురేంద్ర మాట్లాడుతూ రవాణాశాఖ ఆధీనంలో నిర్బంధించి ఉన్న వాహనాలకు నోటీసులు జారిచేసినప్పటికి సంబంధిత యజమానులు ఇంతవరకు వాహనాల విడుదల కోసం రాలేని కారణంగా ఈనెల 13, 14 తారీఖులలో వాహనాలను బహిరంగ వేలం వెయ్యనున్నట్లు డిటిసి యం పురేంద్ర తెలిపారు. 13వ తారీఖున విజయవాడ విద్యాధరపురం ఆర్టీసీ డిపోలోను 14వ తారీఖున ఉయ్యూరు ఆర్టీసీ డిపోలోను ఉదయం 9గం,,ల నుండి వేలం ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేలంలో విద్యాధరపురం ఆర్టీసీ డిపోలోను మోటార్ సైకిల్స్ %--% 15, ట్రాక్టర్-1, ట్రైలర్ -1 ,ఆటో రిక్షాలు- 12, మూడు చక్రాల గూడ్స్ వాహనాలు - 1, నాలుగు చక్రాలగూడ్స్ వాహనాలు -02, మోటార్ క్యాబ్స్ %--% 01, మ్యాక్సీ క్యాబ్స్-01 మొత్తం 34 వాహనాలని, అలాగే ఉయ్యూరు ఆర్టీసీ డిపోలోను మోటార్ సైకిల్స్ 34, ఆటోరిక్షాలు - 08, మూడు చక్రాల గూడ్స్ వాహనాలు - 4, నాలుగు చక్రాలగూడ్స్ వాహనాలు -01, మోటార్ క్యాబ్స్ %--%01, మ్యాక్సీ క్యాబ్స్-02 మొత్తం 50 వాహనాలున్నాయన్నారు. వేలంలో పాల్గొనుదలచినవారు ఆయా వాహనాలకు అదేరోజు ముందు ధరావత్తు సొమ్ముగా 5000/- రూపాయిలు నగదును చెల్లించలన్నారు. అలాగే గుర్తింపు కార్డుల ఫోటో స్టాట్ కాపీని తీసుకురావాలన్నారు. వేలలో వాహనాలను ఎక్కువ మొత్తానికి పాడుకున్నవారు అదేరోజు అక్కడే మొత్తం సొమ్మును చెల్లించాలన్నారు. ఒకవేళ చెల్లించని యెడల ధరావత్తు సొమ్ముగా చెల్లించిన ఐదు వేల రూపాయలను తిరిగి ఇవ్వబడదని డిటిసి తెలియజేశారు. వేలంలో సొంతం చేసుకున్న వాహనాలకు జివిస్టి పన్ను చెల్లించి రశీదును విజయవాడలోని రవాణాశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. బహిరంగ వేలం నిర్వహిస్తున్న వాహనాలకు సంబందించిన యజమానులు గాని సంబందించిన వ్యక్తులు గాని ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయలను చెల్లించాలనుకుంటే 11వ తారీఖు లోపు విజయవాడ రవాణాశాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించి చెల్లించవచ్చన్నారు. లేని పక్షంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని డిటిసి తెలిపారు.

## ఇంటింటికి కుళాయి పథకానికి నిధులు మంజూరు



భీమవరం, డిసెంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం నియోజకవర్గంలో ప్రతి ఇంటింకి మంచినీటి కుళాయిలను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారని దీనిలో భాగంగా నియోజకవర్గానికి రూ.20 కోట్ల ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కనకారావులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 64 హ్యాబిటేషన్లలో ఈనిధులను ఖర్చు చేసి ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు పైపులైన్లు తదితర పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు . జగనన్న కాలనీలలో ఇప్పటికే పైపులైన్లువేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందని పెదగరువు పంచాయతీలోని చిన్న గరువులో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించడానికి రూ. 58 లక్షలు, కొమరాడ నుండి అనాకోడేరు గ్రామాలను కలుపుతూ రా వాటర్ పథకానికి రూ.68 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే ఈ రెండు పనులకు కూడా నిధులు మంజూరు కానున్నాయని ఆయన తెలిపారు.

## కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



కావలి, డిసెంబర్ 10, ప్రజా పాలన ప్రతినిధి:వైస్సార్సీపీ పట్టణాధ్యక్షులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్ రావు, మరియు నెల్లూరు నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ తో కావలి ఆర్యవైశ్య ప్రముఖులు అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా, ౖవి%శీ%దా గాధంశెట్టి వేణు, చిదేళ్ళ కిశోర్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్, వైస్సార్సీపీ నాయకులు పందిటి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామడిసెంబర్10 ప్రజాపాలన ప్రతినిధి :పట్టణం లోని 18 వ వార్డులో సి సి రోడ్డు నిర్మాణ పనులకు శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి -సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప రిపాలన చేస్తున్నారని ,పెద్ద ఎత్తున నిధులు కేటా యించి నియోజకవర్గంలో సిసి రోడ్లు ,డ్రైనేజీ ల నిర్మా ణాలు చేపట్టామని తెలిపారు ,రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతు న్నామని తెలిపారు ,ఈ కార్యక్రమంలో నగర పంచా యతీ చైర్మన్ ,వైస్ చైర్మన్ ,కౌన్సిల్ సభ్యులువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లడం ముఖ్య ఉద్దేశం:ఎంపీపీ మలక్ బషీర్



కంచికచర్ల డిసెంబర్10 (ప్రజా పాలన ప్రతినిధి) మండల పరిది లోని గని అత్కూరు, కొత్తపేట గ్రామ సచివాల యంలో ఎంపీపీ మలక్ బషీర్ ఆధ్వర్యంలో జగనన్న సంక్షేమ పథకాల పై హౌసింగ్ డిఈ వీరభద్ర రావు ,హౌసింగ్ ఏఈ నరసింహారావు, జెడ్ పి టి సి వేల్పుల ప్రశాంతి ఎంపీడీవో కే శిల్పా సమీక్ష సమావేశం శుక్ర వారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మలక్ బషీర్ మాట్లాడుతూజగనన్న ఇస్తున్న సంక్షేమ పథకా లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడలని,ప్రతి ఒక్క వాలంటీర్లు జగనన్న సంక్షేమ పథకాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. ఓ టి ఎస్ పథకం ద్వారా అన్ని రకాలుగా సంపూర్ణ హక్కులు ఇ స్తున్న జగనన్న ప్రభుత్వం. ఈ పథకం అమలు కాకుం డా చాలా మంది చాలా రకాలుగా సమస్యలు సృష్టిం చే ప్రయత్నం చేస్తున్నారు. పేదల మీద ఉన్న భారం 10 వేల కోట్లు రుణమాఫీ చేస్తుంది జగనన్న ప్రభు త్వం. ఎన్నడూ లేని విధంగా పేదలకు మంచి అవకా శం ఇస్తున్న జగనన్న ప్రభుత్వమే అని గ్రామ ప్రజలకి అవగాహన కల్పించడం జరిగింది. ఎమ్మెల్యే మొండి తోక జగన్మోహనరావు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సహాయ సహకారాలతో కంచికచర్ల మండలం లోని అన్ని గ్రామాలను అభివృద్ధి ఏ ధ్యే యంగా ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పత్తిపాటి సునీత ,షేక్ ఇబ్రహీం ఉప సర్పంచ్ మూర కొండ ఏ డుకొండలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వా ర్డ్ నెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళి అర్పించిన శాసనస భ్యులు వసంత కృష్ణ ప్రసాద్



మైలవరం డిసెంబర్10 ప్రజాపాలన ప్రతినిధి:భా రతదేశ సర్వ సైన్యాధ్యక్షుడు, వీర యోధుడు బిపిన్ రావత్ గారు, మరియు సైనికులు హెలికాప్టర్ ప్రమా దంలో మరణించటం అత్యంత బాధాకరమని మైల వరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు తెలిపా రుశుక్రవారం నాడు మైలవరం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అమరవీరుల చిత్ర పటానికి నూజవీడు డీయస్పీ బి శ్రీనివాసులు, మైలవ రం సిఐ పి శ్రీనుస్థానిక నాయకులతో కలసి నివాళుల ర్పించారుఅనంతరం మాట్లాడుతూభారతదేశం గొప్ప పోరాట యోధుడు కోల్పోయిందన్నారు. ప్రమాదం లో మృతిచెందిన జవానుల అత్మకు శాంతి చేకూరా లని భగవంతుని ప్రార్ధిస్తూరీ నివాళులర్పించారు

## కావలిలో ఓమిక్రాన్

కావలి, డిసెంబర్ 10, ప్రజాపాలన ప్రతినిధి : కావలి పట్టణంలోని ఇద్దరు ప్రముఖ వైద్యులకు కరోనా పాజిటివ్‌గా కొత్తరకం కరోనా ఒమిక్రాన్ వ్యాధిసోకినట్లుగా నిర్ధారణ అవడంతో శుక్రవారం కావలి పట్టణంలోని ప్రజలు కలవరంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అమెరికా నుంచి కావలికి వచ్చిన ఇద్దరు ప్రముఖ వైద్యులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు ప్రచారం ఉంది. వారిద్దరు గురువారం రాత్రి హుటాహుటిన హైదరాబాద్‌కు వెళ్ళి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. అయితే వారు నుంచి రక్త నమూనాలు సేకరించి పూణేల్యాబ్‌కు పంపించినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ ఇచ్చిన సమాచారంలో కావలి పట్టణ అధికార యంత్రాంగం అప్రమత్తమైనట్లు తెలిసింది. వారు నిర్వహించే ప్రైవేటు ఆసుపత్రి సిబ్బందికి కూడా టెస్టులు నిర్వహించినట్లు వైద్యసిబ్బంది తెలుపుతున్నారు.




# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 11, డిసెంబరు 2021


## హక్కులకు విలువ లేనిదేం ప్రజాస్వామ్యం?

ఇటీవల జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి) 28వ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ హక్కులను చూసే రాజకీయ కోణం కూడా ఒకటి ఉందని ఎత్తి చూపడం సరైనదే. ఆ విధంగా తమ ప్రభుత్వం మానవ హక్కుల 'రక్షణ' కంటే, వాటి 'రాజకీయ ప్రభావం' పైనే ఎక్కువ శ్రద్ధ చూపుతోందని ఆయన స్పష్టం చేసినట్లయింది. అదే సందర్భంలో మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ అరుణ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణపై దేశానికి హామీ ఇవ్వడం మానేసి, మోదీ పాలనను ప్రశంసించడంపైనే ఆసక్తి చూపారు. అంతకుముందు, సెప్టెంబరు 2021 చివరి వారంలో, ప్రధాని మోదీ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ భారతదేశాన్ని "అన్ని ప్రజాస్వామ్యాలకు తల్లి" అని పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత దేశాన్ని ఒక స్ఫూర్తిగా చూపే ప్రయత్నం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సాధారణ ప్రజలకు మానవ హక్కులపై హామీ ఉండటం అత్యవసరం. నిరంకుశ వ్యవస్థలలో అటువంటి పరిస్థితులను ఊహించలేం. సాధారణ ప్రజలు ఏమోగానీ కీలక స్థానాలలో ఉన్నవారు సైతం హక్కుల ఉల్లంఘన జరిగితే నిస్సహాయంగా మిగలవలసి వస్తుంది. అందుకు తాజా ఉదాహరణగా మన నరసాపురం లోక్‌సభ సభ్యుడు రఘురామకృష్ణరాజు మనముందున్నారు. తనను ఏపీ సిఐడి పోలీసులు 'అక్రమంగా' అరెస్ట్ చేసి, చిత్రహింసలకు గురిచేశారని, భౌతికంగా హింసించారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. బహుశా స్వతంత్ర భారత దేశంలో మరే పార్లమెంట్ సభ్యుడి నుంచి ఇటువంటి ఆరోపణలను విని ఉండం. హైకోర్టు జోక్యం చేసుకొని బెయిల్ ఇవ్వడంతో ఆయన జైలు నుండి బైటకొచ్చినా, చిత్రహింసలకు గురిచేసినట్లు భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర హోమ్ మంత్రి, లోక్‌సభ స్పీకర్‌లకు వ్యక్తిగతంగా ఫిర్యాదులు చేశారు. అయితే ఆరునెలలు దాటుతున్నా ఇప్పటివరకు ఆయన ఫిర్యాదులపై ఎవరూ ఎటువంటి చర్య తీసుకోలేదు. కనీసం లోక్ సభలో హక్కుల ఉల్లంఘన కింద ప్రస్తావించే అవకాశం కూడా ఇవ్వలేదు. ఒక పార్లమెంట్ సభ్యుడి పరిస్థితే ఈ విధంగా ఉంటే, ఇక సాధారణ పౌరుల గోడు పట్టించుకొనేవారెవ్వరు? ఈ మధ్యనే నాగాలాండులో భద్రతా దళాల తూటాలకు సాధారణ పౌరులు బలయ్యారు. ఈ సంఘటనపై అమిత్ షా విచారం వ్యక్తం చేయడం తప్ప కఠినంగా మాట్లాడలేకపోయారు. ఈ సంఘటనతో జమ్మూ కశ్మీరుతో పాటు ఈశాన్య రాష్ట్రాల ప్రజల పాలిట అశనిపాతంగా మారిన సాయుధదళాల ప్రత్యేక అధికారాల చట్టం మరోసారి చర్చకు వచ్చింది. 1950వ దశకంలో తాత్కాలిక చర్యగా వచ్చిన ఈ చట్టం శాశ్వతంగా తిష్ట వేసుకుంది. ప్రజాస్వామ్యదేశాలలోనే అత్యంత నిరంకుశ చట్టంగా దీనిని పేర్కొనవచ్చు. ఈ చట్టం కారణంగా సాయుధ దళాలకు అపరిమిత అధికారాలు లభిస్తున్నాయి. వారు ఎటువంటి దుశ్చర్యలకు పాలపడిన%--% అకారణంగా పౌరులను కాల్చి చంపినా, వారిని అదుపులోకి తీసుకొన్నా, వారి ఇళ్లలో సోదాలు జరిపినా%--% న్యాయస్థానాలు ఏవీ ప్రశ్నించలేవు. ఈ చట్టం కారణంగా సాధారణ ప్రజలు దారుణమైన హక్కుల ఉల్లంఘనలకు గురవుతున్నారని ప్రస్తుతం కేంద్రంలో కీలక మంత్రిగా ఉన్న వారొక్కరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆంగ్ల పత్రికలో ఒక వ్యాసం రాశారు. కనీసం ఈ చట్టాన్ని ఒకసారి సమీక్ష జరిపమని సుప్రీం కోర్ట్ సూచించినా కేంద్ర ప్రభుత్వం సాహసం చేయలేకపోతున్నది. అలాగే దేశద్రోహ నిబంధనలు ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నాయో కూడా చూస్తున్నాము. కేవలం ప్రభుత్వ చర్యలను విమర్శించారని జర్నలిస్టులను, రచయితలను సహితం అరెస్టు చేస్తున్నారు. ఈ విధంగా అరెస్టు చేసిన వారిపై నేరారోపణ చేసి, కోర్టులలో విచారించటానికి ప్రభుత్వాలు సాహసింపడం లేదు. సోషల్ మీడియా పోస్టింగులకు కూడా అరెస్టులు జరుగుతున్నాయి. చట్టంలోలేని అధికారాలను ప్రభుత్వాలు నిరాటంకంగా పొందుతున్నాయి. ఇదే దూకుడుతో కేంద్ర ప్రభుత్వం కీలకమైన వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చారు. సంవత్సరకాలం పాటు రైతుల నిలబెట్టిన ఉద్యమం వల్ల ప్రభుత్వం వెనుకడుగు వేసి ఆ చట్టాలను రద్దు చేసింది. కానీ ఎందుకు చట్టాలు చేశారు, ఎందుకు రద్దు చేస్తున్నారు?%--% అని చర్చించే అవకాశం ప్రజలకు ఇవ్వడం లేదు. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో అధికార పక్షం సభ్యులే ప్రభుత్వ చట్టాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు. మంత్రులే అసమ్మతి వ్యక్తం చేసేవారు. వారంతా అరమరికలు లేకుండా పార్లమెంటులో సుదీర్ఘ చర్చలు జరిపేవారు. కానీ నేడు అర్థవంతమైన చర్చల పట్ల ఎవ్వరూ ఆసక్తి చూపడం లేదు. హక్కుల ఉల్లంఘనకు ఇక్కడనే బీజం పడుతున్నది. ప్రజల హక్కులను కాపాడటం కోసం మన దేశంలో ఉన్నన్ని కమీషన్ లు మరెక్కడా లేవు. తొమ్మిది జాతీయ కమిషన్లతో పాటు సమాచార కమిషన్లు, రాష్ట్ర స్థాయి కమిషన్ల వంటివి మొత్తం 180 వరకు ఉన్నాయి. అయితే ఇవ్వన్నీ రాజకీయ సర్దుబాట్ల కోసం పదవుల పంపిణీకి ఆలంబనగా ఉంటున్నాయి తప్ప, హక్కుల పరిరక్షణలో తగు శ్రద్ధ చూపలేక పోతున్నాయి. మానవ హక్కులకు విలువ లేని దేశం ప్రజాస్వామ్య హోదాకు అర్హం కాదు. భారత దేశ ప్రజాస్వామ్య ఔన్నత్యం నిలబడాలంటే ప్రజా పాలక పక్షాలు సమిష్టిగా మానవహక్కులపై శ్రద్ధ పట్టాలి. ఇది మనకు మనం చేసుకునే ఉపకారం.

## కష్టాల సుడిగుండంలో కౌలు రైతులు



ఖరీఫ్ సీజనంతా తుఫానులు, వరదలు, తెగుళ్లు, నాశిరకం, కల్తీ విత్తనాలతో మొత్తం నష్టపోయారు. రబీలో వేసిన సెనగ, మినుము పంటలు కుడా దెబ్బతిన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని చెప్పి చేతులు దులుపుకొంది. వాస్తవానికి దెబ్బతిన్న పంటలను సాగు చేస్తున్నది 90 శాంతం కౌలురైతులే. వీరిని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ప్రణాళికలే లేవు. ఒకవైపు తుఫానులు, వరదలు...మరోవైపు కల్తీ, నాశిరకం విత్తనాలతోపాటు అంతు చిక్కని తెగుళ్ల వలన రాష్ట్ర రైతాంగం కుదేలు అవుతున్నది. తుఫానులు, వరదల కారణంగా లక్షలాది ఎకరాల్లో పంటలు నాశనమైనాయి. కల్తీ, నాశిరకం విత్తనాలతో పంటలు దెబ్బతిన్నాయి. తామర పురుగు రావటంతో మిరపను దున్నేస్తున్నారు. ఎకరానికి లక్షలాది రుపాయల పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి ప్రకతి విపత్తుల వలన పంటలన్నీ ధ్వంసం అయినాయి. కౌలురైతుల పరిస్థితి దయనీయంగా మారింది. నవంబర్‌లో వచ్చిన వానల వలన 13.27 లక్షల ఎకరాల్లో ఆహార, ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. రూ.3300 కోట్ల నష్టం జరిగింది. వరి పంట ఊడ్చుకుపోయింది. సెనగ పోలంలోనే కుళ్ళిపోయింది. మినుము, మొక్కజొన్న తదితర పంటలు లక్షల ఎకరాల్లో చేతికొచ్చే పరిస్థితి లేకుండా పోయింది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయి. మొత్తం మీద గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎకరానికి రూ.5 నుండి రూ.7 వేల వరకు సాగు ఖర్చులు పెరిగాయి. ఎకరానికి రూ.40 వేలు పెట్టుబడి పెట్టారు. భూయజమానికి 25 బస్తాల కౌలు ఇవ్వాలి. సార్వ పంట వరదల పాలైంది. దాళ్వ పంటకు నీరు ఇచ్చేది లేదని ప్రభుత్వం చెబుతున్నది. తూర్పు గోదావరి జిల్లా ఉప్పలగుప్తం గ్రామంలో గత 20 సంవత్సరాల నుంచి కౌలు వ్యవసాయం చేస్తున్న మధుర సాయిబాబుకు చెందిన పంట మొత్తం నీట మునిగి పోవడంతో అప్పుల బెంగతో గుండె పోటుతో మరణించాడు. భార్యాబిడ్డలు దిక్కులేని వారయ్యారు. రూ. 15 లక్షల అప్పు ఉంది. ఈ విధంగా డెల్టా ప్రాంతాల్లో కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. కనీసం పరిహారం కూడా వచ్చే దిక్కు లేదు. కౌలురైతు గుర్తింపు కార్డులేదు. రైతు భరోసా రాదు. పంట రుణాలు ఇవ్వటంలేదు. ఇవిగాక, ఇ-క్రాప్ బుకింగ్ భూ యజమాని పేర చేశారు. దాంతో కౌలురైతుల జీవితాలు సుడిగుండంలో చిక్కుకున్నాయి. తడిసిన ధాన్యం కొనటంలేదు. గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర మాయమైపోతున్నది. మార్కెట్ ధర దిక్కైంది. వరి పంటతోపాటు ఇతర పంటలను పరిశీలిస్తే ఊహకు అందని విషాదం కౌలు రైతాంగంలో ఉంది. వాణిజ్య పంటలో ప్రధాన పంట పత్తి. ఈ సంవత్సరం కూడా గూలాబి రంగు పురుగు పత్తి పంటను మింగేసింది. దీనికి తోడు అధిక వర్షాల కారణంగా పత్తి రంగు మారింది. సీజన్ ప్రారంభంలో క్వింటా రూ.8 వేలు ఉంది. రంగు మారిందని, గుడ్డి పత్తని చెప్పి రేటు తగ్గించి కొంటున్నారు. ఎకరానికి రెండు లేక మూడు క్వింటాలు వచ్చే పరిస్థితి లేదు. ఇది ఇలా ఉండగానే కావేరి కంపెనీకి చెందిన ఈ జాదు వెరైటీ విత్తనం ఫెయిల్ అయింది. కర్నూలు జిల్లాలో పత్తి పంట పూత, కాయ లేకుండా పోయింది. ఎకరానికి రూ.50 వేలు పెట్టుబడైంది. కౌలు మరో రూ.30 వేలు పైనే. అది కూడా ముందస్తు కౌలు చెల్లింపు కావడంతో కౌలురైతులు నిండా మునిగిపోయారు. మిరప రైతుల గోడు వినేవాడే లేదు. గత సంవత్సరం మిర్చికి రేటుందని ఈ సంవత్సరం సాగు పెరిగింది. గత సంవత్సరం 3.47 లక్షల ఎకరాలు సాగు చేయగా ఈ సంవత్సరం 4.59 లక్షల ఎకరాలకు విస్తరించింది. అంటే 1.11 లక్షల ఎకరాలకు పెరిగింది. గుంటూరు జిల్లాలో 2.41 లక్షలు, ప్రకాశం జిల్లాలో 94 వేలు, కర్నూలు జిల్లాలో 58 వేలు, కృష్ణా జిల్లాలో 35 వేలు ఎకరాలు సాగు అయింది. గత కొన్నేళ్ళుగా జెమిని వైరస్ (బొబ్బర తెగులు) మిరప పంటను నమిలేస్తున్నది. దీనికి తోడు తామరపురుగు తోడైంది. లక్షలాది ఎకరాల్లో మిరప పంట తామరపురుగు తినేసింది. పంటను దున్నివేయడం తప్ప మరో మార్గం కౌలురైతులకు కనపడటం లేదు. కొన్ని ప్రాంతాల్లో కోతుల బెడద ఉంది. మందలకు మందలు పోలాల్లో పడి పంటలను దూసివేస్తున్నాయి. ఎకరానికి రూ.80 వేల నుండి రూ.లక్ష పెట్టుబడి పెట్టారు. కౌలు రూ.40 వేల పైమాటే. బొబ్బరను తట్టుకొనే రకాలని కల్తీ, నాశిరకం విత్తనాలు, మిరపనారు అమ్మకం విచ్చలవిడిగా జరుగుతున్నది. ఈ సంవత్సరం నాశిరకం విత్తనాలు అంటగట్టారు. ఆశ్చర్యం ఎమిటంటే ఈ కంపెనీలన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'రైతు భరోసా' కేంద్రాల్లో ఉన్నాయి. ఇంతవరకు ఒక్కరి పైన కూడ కేసులు పెట్టలేదు. ఒక్క పైసా కూడా పరిహారం ఇవ్వలేదు. ఖరీఫ్ సీజనంతా తుఫానులు, వరదలు, తెగుళ్ళు, నాశిరకం, కల్తీ విత్తనాలతో మొత్తం నష్టపోయారు. రబీలో వేసిన సెనగ, మినుము పంటలు కూడా దెబ్బతిన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని చెప్పి చేతులు దులుపుకొంది. వాస్తవానికి దెబ్బతిన్న పంటలను సాగు చేస్తున్నది 90 శాంతం కౌలురైతులే. వీరిని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ప్రణాళికలే లేవు. ఎన్యుమరేషన్ సందర్భంగా కౌలు రైతులను గుర్తించి వారిని ఆదుకోవడానికి తక్షణమే ముందుకు రావాలి. వరదలు, తుఫాన్లు, తామర పురుగు, నకిలీ విత్తనాల వలన పంట నష్టపోయిన కౌలు రైతులను గుర్తించి పంటల వారీగా నష్టపరిహారం చెల్లించాలి. ఎన్యుమరేషన్ సందర్భంలో ఇ-క్రాప్ బుకింగ్‌తో సంబంధం లేకుండానే కౌలు రైతుల పేర్లను నమోదు చేసి వారికే బ్యాంకు ఖాతాలో డైరెక్టుగా పరిహార సొమ్మును జమ చేయాలి. తడిసిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి. పదే పదే నాసిరకం విత్తనాలు అమ్ముతున్న కంపెనీలపై, యాజమాన్యంపై కొరడా ఝుళిపించాలి. క్రిమినల్ కేసులు పెట్టి తక్షణమే అరెస్ట్ చేయాలి. అటువంటి కంపెనీలను రైతు భరోసా కేంద్రాల నుండి తొలగించాలి. కొన్ని సంవత్సరాల పాటు మార్కెట్లో విత్తనాలు అమ్మకుండా నిషేధించాలి. ఇ-క్రాప్ బుకింగ్ చేయించుకున్న కౌలు రైతులకు రైతు భరోసా, పంట రుణాలు తక్షణమే అందించి ఆదుకోవాలి. మిరప, అరటి తదితర పంటలకు వాతావరణ బీమా పథకాన్ని వర్తింపచేసి కౌలు రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేకపోతే ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## ప్రాణాలు తీసి...పశ్చాత్తాపమా..!

ఈశాన్య భారత రాష్ట్రమైన నాగాలాండ్‌లో మిలిటెంట్లుగా భావించి సాధారణ పౌరులపై భద్రతా బలగాలు కాల్పులు జరిపిన ఘటనలో 14 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో నాగాలాండ్ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. మోన్ జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకోగా, కేంద్రం ప్రభుత్వంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయ. దీంతో కేంద్ర ప్రభుత్వం పశ్చాత్తాపం ప్రకటించింది. వాహనంలో ఉన్నది తీవ్రవాదులనే అనుమానంతోనే బలగాలు కాల్పులు జరిపాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ఘటనపై దర్యాప్తునకు సిట్‌ను ఏర్పాటు చేసినట్టు వివరించారు. నెల రోజుల్లోగా దర్యాప్తును ముగించి నిందితులను శిక్షిస్తామని హామీ ఇచ్చారు. అయితే దర్యాప్తులు, విచారణలు, శిక్షలతో సరిపుచ్చితే సరిపోతుందా..! భద్రతా బలగాలకు ఉన్న ప్రత్యేక అధికారాలతో అమాయకుల ప్రాణాలు పోవడం ఇది మొదటి సారి కాదు కదా! ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనలేమా..! ప్రజాభిప్రాయం పరిగణన లోకి తీసుకోలేమా..!

**మళ్లీ తెర పైకి రద్దు డిమాండ్**

మోన్ ఘటనతో కాశ్మీర్‌తోపాటు ఈశాన్య భారతంలో సైన్యానికి ప్రత్యేక అధికారాలను కట్టబెట్టే సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం (ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ) రద్దు డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ ద్వారా ఈశాన్య రాష్ట్రాల్లో భద్రతా బలగాలకు ప్రత్యేక అధికారాలు ఉన్నాయి. ఇవి దుర్వినియోగం అవుతున్నాయని, దీని కారణంగా చాలా సంవత్సరాల నుంచి ప్రజలు ఇబ్బందులు పడటంతో పాటు అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారనే ఆరోపణలు, వివాదాలు ఉన్నాయి. ఈ చట్టాన్ని రద్దు చేయాలని దశాబ్దాలుగా డిమాండ్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ వల్ల దేశ ప్రతిష్ట దెబ్బతింటోందనీ, నాగాలాండ్‌లో దీనిని తొలగించాలని ఆ రాష్ట్ర సి.ఎం నిఫియు రియో డిమాండ్ చేశారు. మేఘాలయ ముఖ్యమంత్రి సంగ్మా కూడా కూడా ఈ చట్టాన్ని రద్దు చేయాలంటూ ట్వీట్ చేశారు.

**ఏమిటీ ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ?**

కాశ్మీర్‌తో పాటు ఈశాన్య భారతంలో కల్లోలిత ప్రాంతాలను గుర్తించి, అక్కడ శాంతిభద్రతలను కాపాడేందుకు సైన్యానికి ప్రత్యేక అధికారాలు కట్టబెడుతూ కేంద్రం ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ చట్టాన్ని 1958లో తీసుకు వచ్చింది. ఈ చట్టాన్ని అసోం, కేంద్రపాలిత ప్రాంతం మణిపూర్‌లో అమలుచేశారు. 1987 ఫిబ్రవరి 20న అవతరించిన అరుణాచల్ ప్రదేశ్ దీనిని వారసత్వంగా పొందింది. తదనంతర కాలంలో మేఘాలయ, మిజోరం, నాగాలాండ్ కూ ఈ చట్టాన్ని వర్తింపజేశారు. ప్రస్తుతం అస్సాం, నాగాలాండ్, మణిపూర్ (మణిపూర్ మున్సిపల్ కౌన్సిల్ ఏరియా మినహా), అరుణాచల్ ప్రదేశ్ లోని చాంగ్‌లాంగ్, లాంగ్‌డింగ్, తిరప్ జిల్లాల్లో ఈ చట్టం అమలులో ఉంది. భద్రతా పరిస్థితిలో మెరుగుదల కారణంగా మేఘాలయలో ఏప్రిల్ 1, 2018న ఈ చట్టాన్ని ఎత్తివేశారు. అంతకు ముందే ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ చట్టాన్ని ఉపసంహరించాలని 2015లో త్రిపురలో అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ పరిధి లోకి వచ్చే ప్రాంతాల్లో సైన్యం చర్యలకు సాధారణ కోర్టుల నియమాలు వర్తించవు. భద్రతా దళాల చర్యలపై కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా న్యాయస్థానాల్లో కేసు పెట్టడం కూడా సాధ్యం కాదు. ప్రత్యేక అధికారాల చట్టం లోని 4, 5 నిబంధనలు సైన్యానికి ప్రత్యేక అధికారాలను కట్టబెట్టాయి. ఐదుగురు ఒక చోట గుమిగూడితే, వారిని తీవ్రవాదులుగా లేదా ఉగ్రవాదులుగా అనుమానించి కాల్చివేసే హక్కు సైన్యానికి ఉంది. మారణాయుధాలు ఉన్నాయనే అనుమానం వస్తే ఏ కట్టడాన్నైనా కూలగొట్టవచ్చు. ఎటువంటి వారెంటు లేకుండానే ఏ వాహనాన్నైనా, వస్తువులనైనా సోదా చేయవచ్చు. అంతేకాకుండా ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ చట్టం లోని సెక్షన్ 3 ప్రకారం ఏ ప్రాంతాన్నైనా 'కల్లోలిత ప్రాంతం'గా కేంద్ర ప్రభుత్వం (హోంశాఖ), లేదా రాష్ట్ర గవర్నర్ ప్రకటించవచ్చు.

**అమాయకుల ప్రాణాలు బలి**

ఈశాన్య రాష్ట్రాల్లో అమలులో ఉన్న సాయుధ బలగాల (ప్రత్యేక అధికారాల) చట్టం-1958 భద్రతా బలగాలకు కల్పిస్తున్న అధికారాలు ఎప్పటి నుంచో అమాయకుల ప్రాణాలు బలిగొంటూనే ఉన్నాయి. తిరుగుబాట్లు, వేర్పాటువాదాన్ని, నిషేధిత ఉగ్రవాద సంస్థలను అణచివేసే చర్యల పేరిట...అమాయకుల ఊచకోతకు పాల్పడిన, మహిళలపై సైన్యం అకృత్యాలకు తెగబడిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. మణిపూర్ లోని మలోం గ్రామంలో 2000 నవంబర్ 2న బస్టాప్ దగ్గర నిలబడిన 11 మంది అమాయకులను భద్రతా దళాలు కాల్చి చంపాయి. అందులో 62 ఏళ్ల వృద్ధురాలు, జాతీయ సాహస బాలల అవార్డు అందుకున్న 18 ఏళ్ల బాలుడు కూడా ఉన్నారు. జమ్మూ-కాశ్మీర్‌లో 2000 సంవత్సరంలో జరిగిన చిట్టిసింగ్‌పురా ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు యువకులను సాయుధ బలగాలు కాల్చి చంపాయి. ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసిన జవాన్లను ఏ కోర్టులో విచారించాలనే అంశంపై పన్నెండేళ్లు పట్టింది. 2012లో సుప్రీంకోర్టు జోక్యంతో సైనిక కోర్టులో విచారణకు సైన్యం అంగీకరించింది. 2004 జులై 11న మణిపూర్‌లో ఇంఫాల్‌లో మనోరమ అనే యువతి మృతదేహాన్ని రోడ్డు పక్కన పడేశారు. శరీరంపై సగం సగం బట్టలు, ఒంటి నిండా నెత్తుటి మరకలు, కత్తి గాట్లు, బుల్లెట్ గాయాలు వున్నాయి. హత్యగావించబడ్డ ముందు రోజు రాత్రే ఇండియన్ ఆర్మీ ఆమెను అరెస్ట్ చేసి రోడ్డు మీద హింసించుకుంటూ తీసుకెళ్లిందని స్థానికులు ఆరోపించారు. దీనికి నిరసనగా జులై 14న 'ఇండియన్ ఆర్మీ.. రేప్ అజ్' అన్న బ్యానర్‌ను ప్రదర్శిస్తూ పదకొండు మంది మహిళలు పూర్తిగా వివస్త్రలుగా మారి.. నేరుగా అస్సామ్ రైఫిల్స్ ఆర్మీ బస చేసిన కోట దగ్గరకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో జరిగిన ఆరు ఎన్‌కౌంటర్లపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం నేపథ్యంలో దర్యాప్తు చేపట్టిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంతోష్ హెగ్డే కమిషన్ ఆ ఉదంతాలన్నిటిలో మరణించింది సాధారణ పౌరులేనని, సాయుధ దళాలు భయోత్పాతం సృష్టిస్తుండడంతో సాధారణ పౌర జీవనానికి భంగం కలుగుతోందని తేల్చి చెప్పింది.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కి ఘననివాళులు అర్పించిన మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)స్వర్గీయం సోమేపల్లి సాంబయ్య ప్రియమిత్రులు,అపర చాణక్యులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య కి నివాళులు అర్పించుటకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ ఇంటిదగ్గర సంస్మరణ కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని రోశయ్య సేవలను గురించి స్మరించుకున్నారు. ఈ నియోజకవర్గంలో నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమములు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు రోశయ్య చేతి మీద గానే జరిగాయన్నారు. సోమేపల్లి సాంబయ్య ప్రియమిత్రులు రోశయ్యని వారివురికి ఒకరంటే ఒకరికి ఇష్టం అన్నారు.

సాంబయ్య చాలా విగ్రహాలు రోశయ్య తోనే ప్రారంభించామనిన్నారు. రోశయ్య మనమధ్య లేకపోవడం మనకి మాత్రమే కాదు మన రాష్ట్రానికి కూడా తీరని లోటు అన్నారు. వారియొక్కఆలోచనలు,నడవడిక భావితరాలకు స్పూర్తి దాయకం అన్నారు. చిలకలూరిపేట పట్టణంలో రోశయ్య గారి విగ్రహం ఏర్పాటు చేయాలని అందులో మావంతు సహకారం తప్పక ఉంటుందన్నారు. రోశయ్య



భావాలను ముందుకు తీసుకువెళ్ళడంలోనే ఆయనకు నిజమైన నివాళి అర్పించడం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొప్పురావూరి పటేల్ , కార్యదర్శి దాచేపల్లి.నాగేశ్వరరావు , ట్రెజరర్ వంకాయల శ్రీహరి, ఆర్యవైశ్య కళ్యాణ మండపంకార్యదర్శి పొట్టి శ్రీరాములు, మాజీ అధ్యక్షులు మాజేటి నరేంద్ర గారు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ కె.వి.యస్. కృష్ణుడు,ఆర్యవైశ్య ప్రముఖులు రామగురవయ్య , పెన్నా సాంబశివరావు, గట్టా.రమేష్ , కల్పన కెమికల్స్ శంకర్, చిలకల.రామలింగేశ్వరరావు, శిఖాకొల్లి.రామారావు,అలాగే పార్టీ నాయకులు మురికిపూడి సొసైటీ అధ్యక్షులు సోమేపల్లి. వెంకటసుబ్బయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేరాలింకన్ ,యువజనవిభాగ అధ్యక్షులు సాతులూరి కోటి , వేజర్ల.కోటేశ్వరరావు , పార్టీ నాయకులు బైరావెంకటకోటి , గోవర్ధన్ , జానకిపతి ,హిదాయితుల్లా గారు, సాలెహ ,రత్నారెడ్డి , బి.సి.విభాగం పట్టణ అధ్యక్షులు గుంజి వీరాంజినేయులు ,దశరధరామయ్య , వెంకట్రావు , గోపతోటి జాన్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత



భీమవరం, డిసెంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సుమారు రూ.3 లక్షల 5 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో సుమారు 2 వేల 500 కి పైగా వ్యాధులకు ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా వైద్యానికి సాయం అందజేస్తున్నామని శాసనసభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లి ప్రసాద్, పార్టనేతలు బొక్కా గోపి, చెల్లబోయిన సూర్యప్రకాష్ లు పాల్గొన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర షేక్ జాకీర్ హుస్సేన్ ప్రమాణ స్వీకారం




చిలకలూరిపేట: (ప్రజా పాలన ప్రతినిధి) మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జాకీర్ హుస్సేన్ గారు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు , పలాస టీడీపీ ఇంచార్జ్ గౌతు శిరీష గారు మరియు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ సమక్షంలో నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు నూతనంగా ఏర్పాటైన టిఎన్ఎస్ఎఫ్ కార్యవర్గాన్ని అభినందించారు. జాకీర్ గారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి మరియు విధ్యార్ధుల పక్షాన మరింత పోరాటం చేస్తానని, విధ్యార్ధుల సమస్యలపై క్రియాశీలకంగా పని చేస్తానని తెలియజేశారు.టి యన్ ఎస్ ఎఫ్ విద్యార్థి విభాగం కార్యక్రమంలో పాల్గొని, జాకీర్ కి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.

## మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి




నరసాపురం, డిసెంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈరోజు దేశ వ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి వి కృష్ణారావు అన్నారు. డిసెంబర్ 10వ తేదీ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నర్సాపురం మండలంలోని సరిపల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మానవ హక్కులపై మాట్లాడారు. మరో ముఖ్య అతిథి, న్యాయవాది ఐ.జాన్ కెనడీ మాట్లాడుతూ అధునాతన యుగంలోకూడా ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం చాలా హేయమైన చర్యఅని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గృహిణులందరికి ఆదర్శం గౌస్ బి కరిమూన్



పొన్నూరు, డిసెంబర్10 (ప్రజా పాలన ప్రతినిధి) పొదుపు చేసే గృహిణులందరికి ఆదర్శం గౌస్ బి, కరిమూన్ లు ఆదర్శం అని,వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పొన్నూరు పట్టణ మెప్మా సీ ఎం ఎం జోత్స్నా పేర్కొన్నారు.30 సంవత్సరాలుగా సుదీర్ఘ కాలం మెప్మా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులు ఉండి నేడు సభ్యులుగా విరమణ పొందిన 5 వ వార్డుకు చెందిన గౌస్ బి,కరిమూన్ లను ఆమె ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు వారిని ఆత్మీయంగా వేడుకలు పలికారు.పొదుపు సంఘంలో ఉంటూ ప్రభుత్వడుఅందించిన ఆర్థిక సహాయంతో ఎండు చేపల వ్యాపారం చేసి వారి కుటుంబం ఆర్థికంగా మెరుగుపడటానికి పని చేసిన వారిద్దరూ.ప్రస్తుత తరం వారికి ఆదర్శం అన్నారు.ఎంతో క్రమశిక్షణ మర్యాదతో వారు 30 సంవత్సరాలు గ్రూపులో సభ్యులుగా మెలిగారని వారికి రావాల్సిన పొదుపు సొమ్ము రూ 9,10 వేలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి హక్కులతో పాటు భాద్యతలు పాటించాలి: మద్దెల




కావలి డిశంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: సమాజంలో ప్రతి వ్యక్తి హక్కులతో పాటు భాద్యతలు పాటించాలని ఆర్.వి.డి. ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు మద్దెల వేమకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం కావలి పట్టణం లోని ఆర్ వి డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో మానవ హక్కుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి హక్కులతో పాటు బాధ్యతలుగా ఆచరించాలని మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు అని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసన్న ఆంజనేయులు , యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ మాధవరావు , దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి , సామాజిక కార్యకర్త ముడిగండ్ల మాలకొండ రెడ్డి లు మాట్లాడుతూ దేశానికి సమాజానికి ప్రతి పౌరుడు బద్ధుడై ఉండి దేశ సౌభాగ్యాన్ని అభివృద్ధిని కోరుకోవడం ప్రాథమిక విధులు అని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత స్ఫూర్తితో హక్కులను పరిరక్షించుకుంటూ నెల్సన్ మండేలా , గాంధీజీ అంబేద్కర్ ల స్ఫూర్తితో పౌరుల హక్కులను సాధించుకుంటు ఆదర్శం వంతమైన సమాజాన్ని నిర్మించుకోవడానికి పాలకులు పౌరులు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పూసపాటి బాలాజిని ఘనంగా సత్కరించిన వైసిపి కౌన్సిలర్లు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణములోని శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి పుట్టిన రోజు సందర్భముగా దత్త సాయి సన్నిధి లో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం పేదలకు యచకులకు,నిరశ్రేయులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమనికి ముఖ్య అతిధులుగా మునిసిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి,అన్నపురెడ్డి శ్రీ లక్ష్మీ దంపతులు పాల్గొని దత్త సాయి కి పూజలు జరిపి,అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు.మౌలాలి మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవ కార్య క్రమాలు నిర్వహిస్తున్న బాలాజి అభినందనీయమని కొనియాడారు.శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేస్తూ,పేద ప్రజలను బాలాజి అదుకుంటున్నారని తెలిపారు.ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ దాతల సహకారం తో,పట్టణ ప్రజల సహాయ సహకరాలతో సేవ కార్య క్రమాలు నిరవహిస్తున్నామని,వారందరికీ భగవంతుని ఆశీస్సులతో చల్లగా వుండలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు బాలాజీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ ,దేవరకొండ నాగేశ్వరరావు, కొత్తూరి హనుమంతురావు,మానేపల్లి సుధాకర్, కొరివి రంగయ్య,పుల్లెరి కుర్తి కృష్ణ,చర్మకారుల సంఘ నాయకులు సలికినీడి నాగరాజు, సిద్దు సుబ్బారావు తదితర నాయకులు బాలాజి ని సత్కరించారు.అనంతరం కౌన్సిలర్ మౌలాలి,శ్రీ లక్ష్మీ లను ట్రస్ట్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## మున్సిపల్ ప్రాథమిక పాఠశాల లో యాక్టివిటి బాక్స్ కార్యక్రమం



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)మున్సిపల్ పాఠశాలల్లో యాక్టివిటీ బాక్స రాష్ట్ర పురపాలకపరిపాలనా శాఖ ఆధ్వర్యంలోనిర్వహింపబడుతున్న మున్సిపల్ పాఠశాలల్లో "యాక్టివిటీబాక్స్ -క్విజ్ ప్రోగ్రాం నిర్వహించ బడుతుందని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల సూపర్ వైజర్ పోటు.శ్రీనివాసరావు అన్నారు.గురువారం పట్టణంలోని అన్నిమున్సిపల్ ప్రాథమిక , ఉన్నత పాఠశాలలో కార్యక్రమ నిర్వహణ పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది.క్విజ్ నిర్వహించడం వల్ల విద్యార్థులు పాఠ్యాంశంలోని అంశాలేకాక అనేక అంశాలను తెలుసుకోవడానికి ఆశక్తి పెరుగుతుందని ఎక్కువ అంశాలనుగుర్తుంచుకోవడానికి అవకాశంఉంటుందని,పరీక్షలపై అవగాహన పెంపోందింప జేయడానికి అవకాశం ఉంటుందన్నారు.మనబడి నాడునేడు ద్వారా అన్నిపాఠశాలలకు స్మార్ట్ టి.వి.లు ప్రభుత్వం అందించిందని.కొన్నిపాఠశాలలకు ప్రొజెక్టర్లు ఫ్లాష్ కార్డ్స్ ఇచ్చారని అన్నిటినీ బోధనలో వినియోగించుకోవాలన్నారు. అన్నిపాఠశాలల ప్రధానోపాధ్యాయులు.ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## వాలంటీర్లు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు: బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచపాకు కమల




కావలి డిశంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోని సచివాలయంలో వాలంటరీలు వీధి రౌడీ ల వలేమహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ ఏదైనా సమాచారం అడిగితే ప్రభుత్వం మాది మేమే చెప్పిందే మీరు వినాలంటూ గూండాయిజం చేస్తున్నారని రాష్ట్ర బిజెపి కార్యదర్శి అంచపాకు కమల ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఓటియస్ విధానాన్ని తెలుసుకొనేందుకు పట్టణంలోని 11 వార్డులోని సచివాలయంకు వెళ్లానని తెలిపారు. అయితే ఓటియస్ విధానం గురించి సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న నాపై అక్కడ ఉన్న వాలంటరీ ఆత్మకూరు రాజేష్ సచివాలయంకు వచ్చిన నీవు పని చూసుకోని పోవాలని పథకాల గురించి నీవేంటి మమ్మల్ని ప్రశ్నించేది అంటూ అసభ్య పథజాలాలతో దూషించి ప్రభుత్వం మాది నేనే ఇక్కడ వైసీపీ ఇంచార్జి అంటూ ఒక మహిళా నేత అని కూడా చూడకుండా నాపై విరుచుకుపడి నీ చేతనైనది చేసుకో పో అంటూ గూండాయిజం చేసినట్లు ఆమె తెలిపారు. అయితే సచివాలయ వాలంటరీలను పరివేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి కి జరిగిన విషయాన్ని పోన్ లో వివరించానని వెంటనే వస్తున్నట్లు తెలిపి సాయంత్రం దాకా కూడా రాలేదన్నారు. అసలు అతను వాలంటరీనా వైసీపీ నాయుకుడా ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి సమాదానం చెప్పలాన్నారు. బిజెపి నేతల పట్ల అశ్రద్ధ చూపిన మున్సిపల్ కమిషనర్ బాగోగులు, ఆయన ముడుపులు వివరాలు ఒక్కొక్కటి బయట పెడతామన్నరు. అలానే మహిళా మోర్చా నేత సుభాషిణి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అక్క చెల్లమ్మలకు సంక్షేమమే ద్యేయమనే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో స్రీలు అన్యాయానికి గురౌతున్నా,హత్యాచారంకు గురౌతున్నా ఎవరైనా అల్లరిమూకలు అసభ్యంగా ప్రవర్తించినా పట్టించుకొనే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, జలదంకి బిట్ 1 ఎంపిటీసీ మాదవరావు, మహిళా నేత ఉదయలక్ష్మీ ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మెన్ మద్దిరాల విశ్వనాథమును సన్మానించిన దళిత సంఘాల నాయకులు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)ఈ నెల 7వ తేదీన నూతనంగా చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన టువంటి మద్దిరాల విశ్వనాథంని వారి చాంబర్లో పలువురు దళిత సంఘాల నాయకులు కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.కొత్తగా నియమితులైన చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్లాలని నాయకులు పేర్కొన్నారు.కలిసిన వారిలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు వంజా ముత్తయ్య, వైసిపి నాయకులు సాతులూరి రవి, జెర్రిపోతు నాగరాజు, రాయపూడి రాధాకృష్ణ, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సాతులూరి బసవయ్య, కొమ్ము రాజేష్, మైలా రాజేష్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ టీడీపి అధ్యక్షులు పిల్లి కోటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)నియోజకవర్గ ఐ టీడీపి అధ్యక్షులు పిల్లి కోటి జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్వగృహంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మరియు పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, పార్టీ కోసం అత్యంత కష్టపడి పని చేస్తున్న మీకు మంచి ఆరోగ్యం, సంతోషం మరియు ప్రజలకు దీర్ఘకాలం సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్న మీరు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మరియు ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, ఐ టీడీపి సభ్యులు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే సమీక్ష



నరసాపురం, డిసెంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరైన 2 కోట్ల రూపాయల పనులకు ప్రతిపాదనలను తయారుచేసి పనులు వేగంగా పూర్తిచేయాలని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని స్టీమర్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు తయారుచేసి పనులు ప్రారంభించాలనిపట్టణ డ్రైనేజ్ వ్యవస్థను పూర్తి ప్రక్షాళనచేసి నేషనల్ హైవే ప్రధాన డ్రైన్ కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. మంచినీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పట్టణంలో శానిటేషన్ విషయంలో అసత్వం వహించదని నిర్మాణంలో ఉన్న బరియల్ గ్రౌండ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఈసందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ పి.ఎమ్ సత్యవేణి, మున్సిపల్ ఏఈలు రవితేజ, మణి తదితరులు పాల్గొన్నారు.



# 2 వేల నోట్లు తగ్గుతున్నాయి

ముంబై, డిసెంబర్ 10, :ప్రస్తుతం చెలమణిలో ఉన్న 2000 రూపాయల నోట్ల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. ఈ ఏడాది నవంబర్‌లో చలామణిలో ఉన్న 2000 రూపాయల నోట్ల సంఖ్య 223.30 కోట్లకు తగ్గింది. చలామణిలో ఉన్న నోట్లలో ఇది దాదాపు 1.75 శాతం. మార్చి 2018 లో కరెన్సీ చలామణిలో ఉన్న రెండువేల రూపాయల నోట్ల సంఖ్య 336.3 కోట్లు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓ నివేదికను విడుదల చేసింది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ ఒక్క 2000 రూపాయల నోటు కూడా ముద్రించలేదు. 2016 నవంబర్ 8న అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేస్తున్నట్లు సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. రూ.1000, రూ.500 నోట్లను రద్దు చేసింది. రద్దు చేసిన నోట్ల స్థానంలో రూ.2000, రూ.500 నోట్లను తీసుకొచ్చింది. అనంతరం రూ.200 నోట్లను కూడా తీసుకుకొచ్చింది. కానీ పెద్ద నోట్లను రద్దు చేసిన తర్వాత ఆ స్థానంలో రూ.2000 విలువైన నోట్లు చలామణిలోకి తీసుకువచ్చిన తర్వాత క్రమ క్రమంగా తగ్గిపోయింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ప్రకటించారు. అంతేకాకుండా 2018-19 తర్వాత కొత్తగా రూ.2000 నోట్ల ముద్రణ కూడా నిలిపివేసినట్లు స్పష్టం చేశారు.మార్చి 30, 2018 నాటికి మొత్తం కరెన్సీ చలామణిలో 2000 విలువైన నోట్లు 3362 మిలియన్ నోట్లు ఉన్నాయని అప్పటి ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ తెలిపారు. వాల్యూమ్ పరంగా ఇది 3.27 శాతంగా ఉంది. వాణిజ్యపరంగా ఈ విలువ 37.26 శాతంగా ఉంది. 26 ఫిబ్రవరి 2021న 2000 నోట్ల సంఖ్య 2499 మిలియన్లకు తగ్గింది. ఇది మొత్తం నోట్లలో 2.01 శాతం మరియు విలువలో 17.78 శాతంగా ఉంది.

# బూస్టర్ డోస్ తప్పదా..?

దేశంలో ఒమిక్రాన్ వేరియంట్ టెన్షన్ పెడుతోంది. అంతకంతకూ కేసులు పెరిగిపోతున్నాయి. కరోనా వైరస్ రెండేళ్ల నుంచి రోజుకో రూపంతో మానవాళిని భయపెడుతూనే ఉంది. కరోనా సెకండ్ వేవ్ లో డెల్టా వేరియంట్ సృష్టించిన విధ్వంసం నుంచి ప్రపంచం బయటపడుతున్నది అనుకున్న వేళ దక్షిణాఫ్రికాలో సరికొత్త వేరియంట్ వెలుగులోకి వచ్చింది. నవంబర్ 24 న వెలుగులోకి వచ్చిన కొత్త వేరియంట్ ఒమిక్రాన్ క్రమక్రమంగా ప్రపంచ దేశాలలో విస్తరిస్తోంది. ఇప్పటికే దక్షిణాఫ్రికా సహా ఇతర దేశాల శాస్త్రవేత్తలు ఒమిక్రాన్ వ్యాప్తి, వ్యాధి తీవ్రత, లక్షణాలు, వ్యాక్సిన్ పనిచేసే తీరూపాయి పరిశోధనలు వేగవంతం చేశారు. అయితే తాజాగా ఒమిక్రాన్ పై జపాన్ కు చెందిన శాస్త్రవేతలు కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు.ఒమిక్రాన్ ప్రారంభ దశలోనే డెల్టా వేరియంట్ కంటే 4.2 రెట్లు ఎక్కువ వేగంతో వ్యాపిస్తున్నట్లు జపాన్ శాస్త్రవేత్తలు వెల్లడించారు. క్యోటో విశ్వవిద్యాలయంలోని ఆ ఆరోగ్య, పర్యావరణ శాస్త్రాల ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న హిరోషి నిషియురా..




దక్షిణాఫ్రికాలోని గౌటెంగ్ ప్రావిన్స్‌లోని నవంబర్ 26 వరకు అందుబాటులో ఉన్న జన్యు డేటాను విశ్లేషించారు. ఈ మేరకు ఒమిక్రాన్ వ్యాప్తిపై సంచలన విషయాలను వెల్లడించారు.అయితే బూస్టర్ డోస్ ఒమిక్రాన్ నుంచి రక్షణ కల్పిస్తుందని అంటున్నారు నిపుణులు. న్యూ వేరియంట్‌ను ఎదుర్కోవాలంటే వ్యాక్సినేషన్‌ను వేగవంతం చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఒమిక్రాన్ వేరియంట్ దడ పుట్టిస్తోంది. జెట్ స్పీడ్‌తో విస్తరిస్తూ ప్రపంచదేశాలపై పంజా విసురుతోంది. వరల్డ్ వైడ్‌గా 2వేలమందికి పైగా ఒమిక్రాన్ బారిన పడ్డారు. ఇక మనదేశంలో ఇప్పటివరకు 24 కేసులు నమోదయ్యాయి. ఐతే తాజాగా మహారాష్ట్రలో ఒమిక్రాన్‌ను జయించాడు ఓ యువకుడు. రిపోర్టుల్లో నెగెటివ్ రావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసిన వైద్యులు..వారం పాటు హోమ్ క్వారంటైన్‌లో ఉండాలని సూచించారు. అయితే, న్యూ వేరియంట్ విజృంభణతో మరింత అప్రమత్తమైన కేంద్రం.. ఒమిక్రాన్ బాధితులకు కొవిడ్ ఆస్పత్రుల్లోనే ట్రీట్‌మెంట్ అందించాలని స్పష్టం చేసింది. ఒమిక్రాన్ బారిన పడిన వారిని ఐసోలేషన్‌లో ఉంచాలని..వారి నుంచి వైరస్ ఇతరులకు వ్యాపించకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. ఈ న్యూ స్ట్రెయిన్‌ను నియంత్రించాలంటే వ్యాక్సిన్‌తో పాటు కొవిడ్ రూల్స్ పాటించాలని తేల్చి చెప్పింది. ఇక, కరోనా వేరియంట్లపై సమర్థవంతంగా పనిచేస్తున్న ఫైజర్ టీకా.. ఒమిక్రాన్ నుంచి మాత్రం పాక్షికంగానే రక్షణ కల్పిస్తోందని తెలిపింది సౌతాఫ్రికా హెల్త్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్. అయితే, బూస్టర్ డోసు తీసుకోవడం ద్వారా ఒమిక్రాన్ నుంచి రక్షణ లభిస్తుందని అభిప్రాయపడింది. కొవిడ్ బారినపడి, రెండు డోసుల టీకా తీసుకున్నవారికి కూడా మహమ్మారి నుంచి రక్షణ లభిస్తుందని వెల్లడించింది. ఇక అటు ఫైజర్ సంస్థ కూడా.. తమ టీకా తొలి రెండు డోసులు ఒమిక్రాన్‌పై అంతగా ప్రభావం చూపకపోయినా, బూస్టర్ డోసు యాంటీబాడీలను 25 రెట్లు పెంచుతుందని తెలిపింది. మరోవైపు ఒమిక్రాన్ వేరియంట్‌ను నియంత్రించేందుకు వీలైనంత త్వరగా టీకాలు వేయాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది డబ్ల్యూహెచ్చో. వేరియంట్‌లో జరుగుతున్న ఉత్పరివర్తనాలు ఆందోళనకరంగా ఉన్నాయని.. పేద దేశాలకు మరిన్ని వ్యాక్సిన్‌లను అందుబాటులో ఉంచాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ఇక ఒమిక్రాన్ వేరియంట్‌లో ఉన్న మొత్తం 37 ఉత్పరివర్తనాలను సమర్థవంతంగా అణచివేసేలా.. సొట్రోవిమాబ్ అనే డ్రగ్‌ను అభివృద్ధి చేసింది బ్రిటన్?కు చెందిన సంస్థ. ప్రయోగశాలలో ఒమిక్రాన్‌ను పోలిన వైరస్‌పై ఈ మందును ప్రయోగించగా..సత్ఫలితాలు నమోదైనట్లు ప్రకటించింది

# ఎవ్వరికి పట్టని ప్రజారోగ్యం



హైదరాబాద్, డిసెంబర్ 10, :నగరంలో నానాటికీ హోటళ్లు, రెస్టారెంట్లు ప్రజల రద్దీ కారణంగా వెలుస్తున్నాయి. కంటోన్మెంట్‌తో పాటు నగరంలో హంగూ ఆర్భాటాలతో నూతన పోకడలకు నిలయాలుగా నిలుస్తున్నాయి. ఇక ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్ల పక్కన ప్రత్యక్షమ య్యే తోపుడు బండ్లకు లెక్కేలేదు. ఇవన్నీ ప్రజల ఆహార అవసరాలను తీరుస్తున్నప్పటికీ అందులో నాణ్యత ఎంత..? అంటే మాత్రం స్పష్టంగా సమాధానం చెప్పలేని పరిస్థితి. వీటిపై ఎలాంటి నిఘా లేకపోవడంతో నిర్వాహకులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. నాణ్యత లేని తినుబండారాలను విక్రయిస్తున్నారని, తద్వారా ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కంటోన్మెంట్ ప్రాంతంతో పాటు నగరానికి ఇతర జిల్లా ల నుంచి వచ్చిన వారు ఆహారం కోసం హోటళ్లు, బిర్యానీ సెంటర్లు, తోపుడు బండ్లు వంటి వాటిని ఆశ్రయిస్తుంటారు. ఇక భోజన వేళలో చాలా మంది కర్రీ పాయింట్లను వెతుక్కుంటూ వెళ్తారు. రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టుగా ఆల్పాహార సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. అయితే వీటిలో చాలా వరకు అపరిశుభ్రత వాతావరణంలోనే నిర్వహిస్తున్నారు. బిర్యానీ సెంటర్లలో నిల్వ మాంసం, హోటళ్లలో కుళ్లిన కూరగాయలతో వంటలు చేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో రోడ్డు పక్కన బజ్జీలు, గారెలు వేసే బండ్లలో సైతం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని సమాచారం. దీంతో చాపకింద నీరులా ప్రజారోగ్యం దెబ్బతింటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. కంటోన్మెంట్‌లో నిల్వ ఉంచిన చికెన్ బిర్యానీ, మటన్‌ను గుర్తించి కేసులు నమోదు చేశారు. ఇటీవల ఓ హోటల్‌లో పాచిపోయిన బిర్యానీని వడ్డించడంతో హోటల్‌లో గలాటా జరిగిన విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. అదే విధంగా నగరంలోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో చికెన్ బిర్యానీలో కోడి ఈకలు వచ్చిన సంఘటన చోటుచేసుకున్నది. తాజాగా రెండు రోజుల క్రితం కంటోన్మెంట్ ప్రాంతంలో ఓ బిర్యానీ సెంటర్‌లో పెరుగు అన్నం ఆర్డర్ చేయగా అన్నంలో చీమలు వచ్చాయి. సిబ్బందిని నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ఆహార తనిఖీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విధంగా పలు ఘటనలు చోటు చేసుకుంటున్నప్పటికీ హోటళ్ల నిర్వాహణపై అధికారులు దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హోటళ్లలో అపరిశుభ్రత రాజ్యమేలుతున్నా అధికారులు పర్యవేక్షణ కరువైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హోటళ్లు, స్వీట్‌షాపులు, బేకరీలలో నెలకు కనీసం పది శాంపిల్స్ తీసుకోవాలి. అయితే నగరంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఉన్నప్పటికీ తనిఖీలు నిర్వహించట్లేదని సమాచారం. దీంతో వ్యాపారులు వండిందే వంట.. వడ్డించిందే ఆహారం అన్న చందంగా తయారైంది. చాలా హోటళ్లలోని వంటశాలల్లో వంటపాత్రలు, ఆహారం వడ్డించే ప్లేట్లు, ఇతర పాత్రలు శుభ్రం చేయటంలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని వినియోగదారులు చెబుతున్నారు. తాగేందుకు కలుషిత నీటినే ఇస్తున్నారని వాపోతున్నారు. ఇక మద్యం దుకాణాల వద్ద విక్రయించే ఆహార పదార్థాలు మరీ దారుణంగా ఉంటున్నాయని సమాచారం. మద్యం మత్తులో ఉన్నవారు ఆహార నాణ్యత పట్టించుకునే పరిస్థితి ఉండకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు నామ మాత్రంగా రెండు మూడు సార్లు తనిఖీలు నిర్వహించి నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని స మాచారం. ఇప్పటికైనా ఫుడ్‌సేఫ్టీ అధికారులు స్పందించి నిత్యం హోటళ్లలో తనిఖీలు నిర్వహించాలని, తద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడాలని జనం కోరుతున్నారు.

# చెన్నమనేనికి షాకేనా..?



కరీంనగర్, డిసెంబర్ 10, :వేములవాడ నియోజకవర్గంలో ప్రత్యేక సమీకరణాలు చేపట్టే పనిలో టీఆర్ఎస్ అధిష్టానం నిమగ్నం అయినట్టుగా తెలుస్తోంది. ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నమనేని రమేష్ బాబుకు ప్రత్యామ్నాయ నాయకున్ని ఎంపిక చేసుకుని రానున్న ఎన్నికల నాటికీ సిద్ధం చేసే పనిలో పడినట్టు అర్థం అవుతోంది. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావును పార్టీలో చేర్పించుకుంటున్నట్టుగా సమాచారం.సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబును స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు కొంప ముంచాయా అన్న చర్చ సాగుతోంది. ఇప్పటి వరకూ ఆయనకు వ్యతిరేకంగా అధిష్టానానికి ఫిర్యాదు చేసిన వారు అంతగా లేరనే చెప్పాలి. స్థానికంగా ఆయనపై వ్యతిరేకత ఉన్నప్పటికీ ఈ విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి పూర్తి స్థాయిలో తీసుకెళ్లలేకపోయారు స్థానిక నాయకులు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో చందుర్తి మండలం సనుగుల ఎంపీటీసీ సభ్యుడు మాదాసు వేణు నామినేషన్ వేయడం ఆయనకు విజయ్ కుమార్, మహేష్‌లు నామినేషన్ వేయడంతో అధిష్టానం వారితో చర్చలు జరపాల్సి వచ్చింది.ఈ నేపథ్యంలో వారు మంత్రి కేటీఆర్‌తో భేటీ అయినప్పుడు వేములవాడలో నెలకొన్న పరిణామాలను వివరించినట్టుగా సమాచారం. వీరిలో వేములవాడ కౌన్సిలర్లు విజయ్, మహేష్‌లు ఒకప్పుడు చెన్నమనేనికి ప్రియ శిష్యులుగా ఉన్న వారే. అయితే వారే ఇప్పుడు ఆయనకు వ్యతిరేకంగా జట్టు కట్టడం గమనార్హం. కేటీఆర్‌తో భేటి అయినప్పుడు వేములవాడలో నెలకొన్న వైఫల్యాలు, పార్టీ కేడర్‌లో నెలకొన్న నిరాశ, నిస్పృహలను కూడా వివరంగా చెప్పినట్టు తెలుస్తోంది. పార్టీ కేడర్‌పై వివక్ష చూపుతుండడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని కూడా చెప్పుకున్నట్టు తెలుస్తోంది. వేములవాడ నాయకులు చెప్పిన వివరాలను అసాంతం విన్న కేటీఆర్ ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకునే పనిలో నిమగ్నం అయినట్టు తెలుస్తోంది.కరీంనగర్ నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఓ సారి ఎమ్మెల్సీగా పోటీ చేసిన చల్మెడ లక్ష్మీ నరసింహరావు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మల్కపేటకు చెందిన ఆయన కరీంనగర్ సమీపంలో మెడికల్ కాలేజీ నిర్వహిస్తున్నారు. లక్ష్మీ నరసింహరావు తండ్రి ఆనందరావు గతంలో ఓ సారి రాష్ట్ర మంత్రిగా కూడా పనిచేశారు. అయితే ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న లక్ష్మీ నరసింహరావుకు వచ్చే ఎన్నికల్లో వేములవాడ నుండి పార్టీ టికెట్ ఇవ్వాలన్న యోచనతోనే పార్టీ అధిష్టానం అతన్ని టీఆర్ఎస్ పార్టీలో జాయిన్ చేసుకున్నట్టుగా తెలుస్తోంది. వేములవాడ నియోజకవర్గానికి చెందిన వారే కావడం వల్ల లాభం చేకూరుతోందన్న అంచనాతోనే చల్మెడను పార్టీలో చేర్పించుకున్నట్టుగా తెలుస్తోంది. వ్యక్తిగతంగా కూడా క్లీన్ చీట్ ఉన్న ఆయనకు వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే సానుకూల ఫలితాలు పొందవచ్చని కూడా భావిస్తున్నట్టు సమాచారం.

# ఖమ్మంలో మొక్కజొన్నకు మొగ్గు



ఖమ్మం, డిసెంబర్ 10, : రైతులు మొక్కజొన్న సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. వరి కోతలు పూర్తికావస్తుండడంతో పెద్దఎత్తున ఆరుతడి పంటగా మొక్కజొన్నను సాగు చేసేందుకు దృష్టి సారించారు. ఇప్పటికే కొత్తూరు, సిద్ధారంతోపాటు మరికొన్ని గ్రామాల్లో సుమారు 50ఎకరాలకు పైగా జీరో టిల్లేజ్ (దున్నకుండానే విత్తనాలు నాటడం) పద్ధతిలో మొక్కజొన్న వేశారు. రేజర్ల గ్రామానికి చెందిన యువరైతు సత్యనారాయణరెడ్డి తనకున్న పదెకరాల్లో మొక్కజొన్న సాగును చేపట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు.వానకాలంలో రైతులు వరి సాగు చేసి అధిక దిగుబడులు సాధించారు. ఈ క్రమంలోనే మళ్లీ యాసంగిలో కూడా వరి సాగు చేద్దామనుకున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయబోమని చెప్పడంతో ఒక్కసారిగా కంగుతిన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తుంటే.. కేంద్రం మాత్రం నడ్డి విరిసేందుకు చూస్తోందని గమనించిన రైతులు సీఎం కేసీఆర్ పిలుపుమేరకు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపారు. ఈ యాసంగిలో మొక్కజొన్న వేసేందుకు సిద్ధమయ్యారు.నవంబర్ 15 నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు మొక్కజొన్న సాగుకు అనువైన కాలం. జీరో టిల్లేజ్ పద్ధతిలో ఎకరానికి 8 కిలోల విత్తనాలు అవసరమవుతాయి. వరి కోసిన వెంటనే దుబ్బుల్లో తేమగా ఉన్నప్పుడు తాడు సహాయంతో సాళ్ల మాదిరిగా 6020 సెంటీమీటర్ల మధ్యన విత్తుకోవాలి. మూడు నెలల కాలవ్యవధిలో పంట చేతికి వస్తుంది. ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించవచ్చు. ఈ సాగు ద్వారా రైతులకు దుక్కి, భూమి చదును చేసే ఖర్చు ఆదాతోపాటు 15రోజుల ముందుగానే పంట చేతికివస్తుంది. వ్యవసాయశాఖ సూచన మేరకు 20, 40, 60 రోజుల వ్యవధిలో భాస్వరం, పొటాష్ ఎరువులను వేయాల్సి ఉంటుంది.జీరో టిల్లేజ్ పద్ధతిలో విత్తనాలు నాటడం ద్వారా రైతులకు దుక్కి, భూమి చదును ఖర్చు ఆదా అవుతుంది. ప్రస్తుతం డీజిల్ ధర పెరగడంతో ఎకరా దుక్కికి 6 నుంచి రూ.7 వేల వరకు ఆదా కావడమే కాకుండా పంటకాలం కూడా పదిరోజులు తగ్గుతుంది. దీంతోపాటు దిగుబడి సైతం ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు వస్తుంది. వరికోతలు కోసిన వెంటనే కొద్దిగా తేమశాతం అందించి విత్తనాలు సాగు చేసుకోవడం వల్ల రైతులు మామూలు పంట మాదిరిగానే దిగుబడులు సాధించవచ్చు.

## ఓటు హక్కు వినియోగించుకొన్న ఎమ్మెల్యే సంజయ్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి



జగిత్యాల, డిసెంబర్, 10 ( ప్రజాపాలన ప్రతినిధి): ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జగిత్యాల ఎంపీడీవో కార్యాలయంలో ఓటు హక్కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ. శ్రావణి ప్రవీణ్ వినియోగించుకొన్నారు.

## హై కేర్ ఆస్పత్రి ప్రక్కన శ్రీ స్వామి అయ్యప్ప అన్నదాన సేవా సమితిఅర్.వి స్వామి సిండికేట్



మధిర వారి అద్వర్యంలో 36వ రోజు అన్నదాన కార్యక్రమం మధిర డిసెంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధిమధిర మండలం అత్కురు గ్రామ సర్పంచ్ శ్రీమతి అబ్బూరి. సంధ్యారాణి- రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అర్.వి స్వామి సిండికేట్ అధ్వర్యంలో మాలాధరులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాతలు సందర్భంగా గా మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అన్నారుఅదేవిధంగా మాలా దారులకు అన్నదానం చేయడం అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఈ అన్నదానం చేయడం వల్ల స్వామి అయ్యప్ప కృపకు పాత్రులు అయ్యావని తెలిపారు అనంతరం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆర్ వి ఆర్ సిండికేట స్వామి అయ్యప్ప వారందరికీ ధన్యవాదాలు తెలిపారు అనంతరం దాతలకు కు అబ్బూరి వారికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అర్.వి స్వామి, వెంకటరెడ్డి స్వామి, నల్లమల గోపి స్వామి, కాస్తల సతీశ్ స్వామి, సిండికేట్ సభ్యులు మరియు మాలాధారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న బెల్లంపల్లి ప్రజా ప్రతినిధులు



బెల్లంపల్లి డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శుక్రవారం నాడు జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండల ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తో కలిసి బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన తెరాస ప్రజాప్రతినిధులు అందరూ పార్టీ క్రమశిక్షణకు, నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి ఓటు హక్కును వినియోగించుకున్నారని తెరాస పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండలంలోని ఎంపిటీసీలు ,జడ్ పీటీసీలు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, హాజరై ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న శ్రావణి



జగిత్యాల, డిసెంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిది. ): జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఓటును జగిత్యాల ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎమ్మెల్సీ ఓటుహక్కు వినియోగించుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



కాగజ్ నగర్ డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ స్థానానికి జరుగుతున్న ఎన్నికకు తమ ఓటు హక్కును ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తో కలిసి మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ ఓటు హక్కును వినియోగించుకొని పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్స్ అఫిషియో మెంబర్ హోదాలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన ఓటు హక్కునువినియోగించుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో ఏడు మండలాలలోని జడ్పిటిసి ఎంపిటిసి సభ్యులు కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల కౌన్సిలర్లు కలిపి 96 మంది ఓటర్లు ఉండగా అందులో ఇద్దరు గైర్హాజరు ఉండగా మొత్తం 94 మంది తమ ఓటు హక్కును ఎమ్మెల్సీ ఎలక్షన్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగించారని ఎన్నికల అధికారి తెలిపారు.

## జానపద గాయకురాలు కుమ్మరి దుర్గవ్వ ను సన్మానించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని కోటపల్లి మండలం రొయ్యల పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి దుర్గవ్వకు సినీ పరిశ్రమలో అగ్రహీరోగా వెలుగొందుతున్న పవన్ కళ్యాణ్ నటించిన బీమ్లా నాయక్ సినిమాలో పాట పాడే అవకాశం రావడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఈ సందర్భంగాశుక్రవారం నాడు బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుర్గవ్వను ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న నేతకాని కులానికి చెందిన జానపద గాయకురాలు కుమ్మరి దుర్గవ్వ గొంతును సినిమా వర్గాలు గుర్తించి అవకాశం కల్పించడం ఎంతో గర్వించదగ్గ విషయమని రానున్న రోజుల్లో దుర్గవ్వకు మరిన్ని అవకాశాలు వచ్చి మరిన్నిపాటలు పాడి జిల్లాకే గర్వకారణం కావాలని ఆయన అన్నారు. అనంతరం తన కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ తోంగల సత్యనారాయణ , బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ రాణి-సురేశ్ , ఆకెనపల్లి ఎంపీటీసీ పొట్లపల్లి సుభాష్ రావు , బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోటపలుకుల రాజశేఖర్ , కౌన్సిలర్లు గెల్లి రాయలింగు , బొడ్డు నారాయణ , తాండూరు జడ్పీటీసీ సాలిగామ బాణయ్య , తెరాస పార్టీ నాయకుడు మల్లేష్ , నేతకాని సంఘం నాయకులు రాజేష్ , యువరాజ్ , వెంకటి, తదితరులు పాల్గొన్నారు .

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ, రావత్ కు ఘన నివాళి



బెల్లంపల్లి డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి:తమిళనాడులో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అసువులు బాసిన భారత త్రివిధ దళాల అదిపతి బిపిన్ రావత్ తో పాటు పలువురు సైనికులు సందర్భంగా గురువారం రాత్రి బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కాంటా చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు సజ్జు షఫీ, అధ్యక్షులు కృష్ణ,ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు మాట్లాడుతు ప్రమాదంలో సైనిక అధికారి తో పాటు సైనికులు చనిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. భారత దేశ సైనిక బలాన్ని ప్రపంచ నలుమూలలకు చాటిచెప్పిన ఘనత ఆయనదని అన్నారు. భారత రక్షణ దళాలను దేశ రక్షణలో చాక చక్యంగా వ్యవహరించే వ్యూహ రచనలు రూపొందించడంలో దిట్ట అయిన రావత్ మరణం దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రెండవ రోజు నిరసన



బెల్లంపల్లి డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణలోని నాలుగు బొగ్గు బ్లాకులను వేలం ద్వారా కమర్షియల్ మైనింగ్ పేరిట ప్రైవేటు వారికి కేటాయించే విధానానికి నిరసనగా సింగరేణి లో ఇచ్చిన 72 గంటల సమ్మె పిలుపులో భాగంగా బెల్లంపల్లి ఏరియా లో జాతీయ సంఘాలతో పాటు రెండవ రోజు సమ్మెను విజయవంతం చేశామని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం నాడు గోలేటి టౌన్షిప్ లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం మరియు జాతీయ సంఘాల నాయకులతో గోలేటి టౌన్షిప్ లో రాస్తారోకో చేయడం జరిగింది ఆయన తెలిపారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణి ద్వారానే ఉత్పత్తి చేసే విధంగా సింగరేణికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజీ కేసుతో పాటు జాతీయ కార్మిక సంఘాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గోవా టూర్ ముగించుకొని ఇంటికి చేరుకున్న అన్నారుగూడెం ఎంపీటీసీ దంపతులు

తల్లాడ, డిసెంబర్ 10 (ప్రజాపాలన న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఎంపీటీసీలందరూ గోవా టూర్ కు తరలివెళ్లారు. ఈ నేపథ్యంలో తల్లాడ మండలం లోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ - 1 గోవిందు విజయమ్మ, శ్రీనివాసరావు దంపతులు గోవా పర్యటన ముగించుకొని గురువారం రాత్రి ఇంటికి చేరుకున్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పిలుపు మేరకు వారు టూర్ కు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ పలు అధునాతన దేవాలయాలు, బీచ్ లు, చూడదగ్గ ప్రదేశాలు చూసి తిలకించారు. అదేవిధంగా దంపతులు ఇరువురు బీచ్ లో సరదాగా గడిపి పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని ఇంటికి చేరుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఇంటికి వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ ఓట్లలో భాగంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవా టూర్ తమకు ప్రత్యేక మధురానుభూతిని నింపిందని ఈ సందర్భంగా తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర..



తల్లాడ, డిసెంబర్ 10 (ప్రజాపాలన న్యూస్): తల్లాడకు చెందిన యుద్దనపూడి శ్రీకాంత్, జోహాన నూతన దంపతులను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆశీర్వదించారు. శుక్రవారం తల్లాడలోని ఆర్బీ గార్డెన్ లో రిసెప్షన్ కు ఆయన హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి, జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే, ఈసూబ్, రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి, గొల్లగూడెం సర్పంచి నారిపోగు వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు గరిదేపల్లి వెంకటేశ్వరరావు (జివిఆర్), ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వరరావు, బద్దం కోటిరెడ్డి, బిసి నాయకులు సరికొండ కస్తూరి రాజు, వార్డ్ నెంబర్ తేళ్ళూరి రఘు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ను బహిస్కరించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్10, ప్రజాపాలన :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు బహిష్కరించారు. శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంచిర్యాల, బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ లకు చెందిన జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు ఓటింగ్ లో పాల్గొనకుండా పోలింగ్ ను బహిష్కరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజారిటీ లేని కారణంగా ఎన్నికల్లో పోటీ చేయడం లేదని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు ప్రకటించారు. అలాగే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరుగుతుందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో పాల్గొనడం లేదని ఆయన తెలిపారు. ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు మంచిర్యాల, బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ లకు చెందిన జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ లు పోలింగ్ కు దూరంగా ఉన్నారు.

## లింగాయతులను ఓబీసీలో చేర్చాలి

### జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి కి వినతి పత్రం వీరశైవ లింగాయత లింగ బలిజ సమన్వయ సమితి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : వీరశైవ లింగాయతులను ఓబీసీలో చేర్చాలని కోరుతూ వీరశైవ లింగాయత లింగ బలిజ సమన్వయ సమితి శుక్రవారం జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సమితి గౌరవ అధ్యక్షులు సంగప్ప జేనవడే, అధ్యక్షులు అశోక్ ముస్తపురే, జనరల్ సెక్రటరీ సోమేశ్వర్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్ లు మాట్లాడుతూ.. వీరశైవ లింగాయతులను ఓ బీసీ లో చేర్చక పోవడం వల్ల విద్య, ఉద్యోగ , రిజర్వేషన్ల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. తమను ఓబీసీలో చేసిన ప్రభుత్వానికి తమ సామాజిక వర్గం రుణపడి ఉంటుందని తెలియజేశారు.

## విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువ పత్రాలు పంపిణి



బోనకల్, డిసెంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలో రావినూతల గ్రామం ఉన్నత పాఠశాలలో స్కూల్ పిల్లలకి ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు మండల తహసీల్దార్ రావూరి రాధిక ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధిక మాట్లాడుతూ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేసుకొనుటకు ఎస్సి విద్యార్థులు ఆదాయ, కుల ధ్రువపత్రాలు కొరకు అప్లై చేసుకుని ఉన్నారని,అందరు ఉపకార వేతనాలు కొరకు అప్లై చేసేలా ప్రోత్సహించెందుకు విద్యార్థులకు నేరుగా పాఠశాల వద్దకే వెళ్లి ఆదాయం, కుల ధ్రువపత్రాలు అందజేస్తున్నామన్నారు. ఎస్సి విద్యార్థులు అందరు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి ఇందిరా జ్యోతి,గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ హమీద్ పటేల్

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో జరుగుతున్న అంతర్గత డ్రైనేజీ పనులను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులు, జీహెచ్ఎంసి అధికారులతో కలసి పనుల తీరును పర్యవేక్షించారు. ప్రేమ్ నగర్ ఏ బ్లాకులోని 4వ నంబరు వీధి నుండి 7వ నంబరు వీధి వరకు 40 లక్షల అంచనా వ్యయంతోనూ, 19వ వీధి నుండి 21వ వీధి వరకు 32 లక్షల అంచనా వ్యయంతోనూ, 9వ వీధి నుండి 25 వ వీధి వరకు కోటి రూపాయలు అంచనా వ్యయంతోనూ మొత్తంగా ఒక కోటి డభ్బై రెండు లక్షల అంచనా వ్యయంతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షించి, నాణ్యత ప్రమాణాలను పాటించి, పనులను చేపట్టాలని కాంట్రాక్టర్లకు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డీఈ రమేష్, ఏఈ జగదీష్, వర్క్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, సయ్యద్ మఖ్బుల్ సాబ్, మహ్మద్ నసీరుద్దీన్, మహ్మద్ ఫరూక్, మెహబూబ్ సాబ్, షేక్ అహ్మద్, జహంగీర్, రవి, ఇస్మాయిల్, సోహిల్, హాజీ, అజ్జు ముల్సబ్, వసీమ్, నరేష్ మరియు బస్తీ వాసులు ఉన్నారు.

## 158 ఆఫీసుల్లో పేపర్ లెస్ డ్యూటీ

అదిలాబాద్, డిసెంబర్ 10, :ప్రభుత్వమైనా, ప్రైవేట్? కంపెనీలైనా, ఆఫీసర్లయినా, కామన్? పబ్లిక్? అయినా ఇప్పుడంతా ఆన్లైన్?పైనే ఆధారపడుతున్నారు. అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని అటు అడ్మినిస్ట్రేషన్, ఇటు సేవా రంగాల్లో విరివిగా వినియోగిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అన్ని గవర్నమెంట్ ఆఫీసుల్లో ఈ ఆఫీస్ విధానం అమలు చేయాలని గత జులైలో ప్రభుత్వం ఆదేశించింది. కానీ అంతకుముందే నిర్మల్ ?జిల్లాలో ఈ ఆఫీస్? విధానం అమల్లోకి వచ్చింది. నిర్మల్ కలెక్టర్గా గత మార్చి నెలలో బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ముషారఫ్అలీ ఫారూఖీ ఏప్రిల్? నుంచే ఈ ఆఫీస్ విధానానికి శ్రీకారం చుట్టారు. కాగితాలు, ఫైళ్లతో సంబంధం లేకుండా పకడ్బందీగా అమలు చేశారు. ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా అన్ని గవర్నమెంట్ ఆఫీసుల్లో ఈ ఫైలింగ్ విధానంలో ఉద్యోగులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోనే ఈ ఆఫీస్ విధానంలో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వంద శాతం ఈ ఆఫీస్ విధానంలోనే ఉద్యోగులు పని చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 158 గవర్నమెంట్ ఆఫీసుల్లో కొత్త విధానం అమలవుతోంది. కలెక్టర్ ఆఫీస్తో పాటు నిర్మల్, భైంసా ఆర్డీవో ఆఫీసులు, తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్, అగ్రికల్చర్, హెల్త్?, ఎడ్యుకేషన్?ఇలా జిల్లా ఆఫీసులు మొదలు వివిధ మండల ఆఫీసుల్లో సుమారు 500 మంది ఉద్యోగులు ఈ ఆఫీస్ విధానం వినియోగిస్తున్నారు. ముందుగా ఆయా డిపార్ట్ మెంట్లలో ఎంపిక చేసిన ఉద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చారు. తర్వాత ఒక నోడల్ఆఫీసర్ను నియమించి మానిటరింగ్ చేస్తున్నారు. కరోనా తర్వాత ఈ విధానం ఎంతో ఉపయోగపడుతోంది. ప్రస్తుతం ఈ ఆఫీస్ ద్వారా పేపర్ వినియోగం తగ్గింది. దీంతో ప్రతి నెలా కొన్ని లక్షల రూపాయలు ఆదా అవుతున్నాయి. ఒక్క కలెక్టరేట్లోనే ప్రతి నెలా పేపర్, పెన్నులు, ఇతర స్టేషనరీ వినియోగం తగ్గిపోవడం వల్ల రూ. లక్షన్నర సేవ్ అవుతోందని కలెక్టర్ చెబుతున్నారు. టైం కూడా ఆదా అవుతోందని, పనుల్లో స్పీడ్? పెరిగిందని అంటున్నారు. గతంలో ఒక ఫైల్ కదలాలంటే పది పదిహేను రోజులు పట్టేది. ఇప్పుడు గంటల వ్యవధిలో కలెక్టర్?ను చేరుతోంది. కేవలం చెక్కులు, ట్రెజరీకి సంబంధించిన బిల్లులు మాత్రమే పేపర్ రూపంలో జరుగుతున్నాయి. కింది స్థాయి ఉద్యోగులు మొదలుకొని కలెక్టర్?వరకు ఈ ఆఫీస్ను వినియోగిస్తున్నారు. ఈ విధానంలో ఒక ఫైల్ని స్కాన్ చేసి కంప్యూటర్లో ఒక పోర్టల్?లో ఉంచుతారు. తర్వాత ఆన్లైన్?లో అప్లోడ్ చేసి దశలవారీగా ఆయా సెక్షన్లకు పంపిస్తారు. ఈ విధానంలో ఆ ఫైల్ను ఎక్కడి నుంచైనా ఆఫీసర్లు పరిశీలించవచ్చు. సదరు సెక్షన్ ఆఫీసర్ పరిశీలించాక అది ఆ డిపార్ట్?మెంట్ ?హెడ్?కు, అక్కడి నుంచి కలెక్టర్ లాగిన్కు పంపిస్తారు. కలెక్టర్ ఆ ఫైల్ను పూర్తిగా పరిశీలించి అన్నివివరాలు ఉంటే ఆమోదం తెలుపుతారు. ఇలా కింది స్థాయి అధికారి నుంచి కలెక్టర్? వరకు పేపర్?లెస్? సేవలు చేస్తున్నారు. ఇప్పటికే కలెక్టరేట్తో పాటు కొన్ని ఆఫీసుల్లోని అల్మారాలు మూలకు పెట్టేశారు. పాత ఫైళ్లతో పాటు కొత్త ఫైళ్లను ఎప్పటికప్పుడు స్కాన్చేసి ఈ ఆఫీస్ విధానంలోకి తీసుకొస్తున్నారు. ఈ విధానంతో అడ్మినిస్ట్రేషన్?, సర్వీస్?లలో అకౌంటబిలిటీ, స్పీడ్? పెరుగుతాయని ఆఫీసర్లు చెబుతున్నారు. రాష్ట్రంలోనే నిర్మల్?జిల్లా ఈ ఆఫీస్ విధానంలో ముందు వరుసలో ఉంది. గత మార్చి నెలలోనే జిల్లాలో ఈ ఆఫీస్ విధానం తీసుకువచ్చాం. ఫలితంగా గవర్నమెంట్ఆఫీసుల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. గతంలో రోజుల తరబడి ఫైళ్లు పెండింగ్లో ఉండేవి. ఇప్పుడు తక్కువ సమయంలోనే ఫైళ్లు కదలడం, పనులు ముందుకెళ్లడం జరుగుతోంది. కలెక్టరేట్తో పాటు అన్ని ఆఫీసుల్లో ఈ విధానం అమలు చేస్తున్నాం. ప్రతి ఫైల్?స్కాన్ చేసి పంపిస్తున్నారు. గతంలో బీర్వాలు, అల్మరాల్లో సంవత్సరాల తరబడి ఫైళ్లు భద్రపరిచేవారు. ఇప్పుడు ప్రతి ఫైల్ను ఆన్లైన్లో ఉంచుతున్నారు.

